18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 27 జనవరి 2025 | పేజీలు 22






## తాడిపత్రిలో
# ఘనంగా ఘంటసాల సంగీత విభావరి
### హాజరైన జెసి ప్రభాకర్ రెడ్డి





**అనంతపురం మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో అత్యంత ఘనంగా ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. తాడపత్రి పట్టణంలోని శ్రీవాణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అవార్డు విజేత శ్రీ చంద్రతేజ బృందం నేతృత్వంలో ఘంటసాల సంగీత విభావరి

మిగతా 3లో



- పది సూత్రాలతో రాబోయే ఐదేళ్లలో జిల్లా తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రణాళికలు
- జిల్లాను అన్నిరంగాలలో అగ్రస్థానంలో ఉంచుతాం
- నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

# సాధనే లక్ష్యం
## స్వర్ణ అనంత



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ సందేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, చదివి వినిపించారు.

మిగతా 3లో

## జిల్లాను అన్ని రంగాలలో
# అగ్రస్థానంలో ఉంచుతాం..
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా ను అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉంచుతామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు.





**పుట్టపర్తి.మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జాతీయ పతాకావిష్కరణ చేసి, గీతాలాపన చేశారు. తదనంతరం పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతకుముందు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ సందేశాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చదివి వినిపిం చారు. ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు.

మిగతా 4లో

## మామూళ్ల దందా
# బయటపెట్టిందెవరు..?
### తప్పు చేస్తేనేం బయటికి చెప్తారా..?

జూనియర్ డాక్టర్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆగ్రహం.. (నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన "జూనియర్ డాక్టర్ల దందా" కథనంపై జిల్లా వైద్యాధికారులు రియాక్షన్)






సూర్య
23 Jan 2025 - Page 1
జూనియర్ డాక్టర్లపై
మామూళ్ల
దందా

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** సంబంధిత శాఖలో ఎవరైనా తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం విచారణ జరిపించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడడం చేస్తుంటారు అధికారులు. కానీ మన వైద్యారోగ్య శాఖలో మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధం. తప్పు చేస్తేనే ఆ తప్పును బయటపెట్టింది ఎవరు అంటూ ఆరా తీస్తున్నారు. ఆరా తీయడమే కాదు బయటపెట్టిన వారెవరో తెలిస్తే వారిని ముప్పు తెప్పలు పెట్టేందుకు అధికారి యం త్రాంగం ఏమాత్రం వెనుకాడడం లేదు. శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మామూళ్ల దందా కు సంబంధించి మీడియాలో కథనాలు రావడంతో ఉన్నతాధి కారుల్లో ఉలికిపాటు మొదలైంది. పైకి మామూలు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నా

మిగతా 4లో

## మండలవ్యాప్తంగా ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు.



పామిడి, మేజర్ న్యూస్: 76వ,గణతంత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని తహ శీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీధర్ మూర్తి, డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీకి, రాజ్యాంగనేత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1947, ఆగష్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందే గాని,1950 దశకంలో రాజ్యాంగ పరంగా దేశానికి సార్వభౌమా ధికారం జనవరి 26న, ప్రకటించారని అసలుసిసలైన స్వాతంత్ర్యం ఈరోజున వచ్చిందన్నారు.దీనికోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేయడంతో బ్రిటిష్ వారి పాలనలోని బానిసత్వం నుండి విముక్తి పొంది స్వేచ్ఛగా, సమానత్వంగా, సార్వభౌమాధికారాలతో జీవిస్తున్నామన్నారు. ప్రాణత్యా గాలతో అమరులు సాధించినందుకు అనాటినుండి ప్రతి సంవత్సరం ఈ రోజున జెండా వందనం సమర్పిస్తున్నామని, వారి పోరాట పటిమను, త్యాగాలను ఎప్పటికీ మరువకుండా నెలనెలా జీతాలు తీసుకుంటున్నం దుకు బాధ్యతాయితంగా తమ, తమ కర్తవ్యాలను, విధులను నిర్వహిం చాలన్నారు. ఎన్నడులేని విధంగా అధికారులు, కార్యాలయపు సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొనడంవిశేషం.అలాగే అన్ని ప్రభుత్వశాఖల కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో తదితర అన్ని కార్యాలయాల్లో ఆకార్యాలయ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి రిపబ్లిక్ దే ను పండుగలవలె సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

### జెండా ఎగరవేసిన కూడేరు మండల టిడిపి నాయకులు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని కమ్మూరు హైస్కూల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడేరు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను పిల్లలకు తెలియజేశారు. దేశం యొక్క భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటి సార్వభౌమాధికారము అంటే ఏమి, ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ చైర్మన్ పల్లకి వీరస్వామి మాజీ సర్పంచ్ పెరిగిచర్ల ఎర్ స్వామి, మాజీ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, జిలాన్, ఓబయ్య, కనగానపల్లి ఈశ్వరయ్య, పీ రమేష్, బూత్ కన్వీనర్ ఎర్రి స్వామి, ఎలిమెంట్రీ స్కూల్ చైర్మన్ దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడా మైదానంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు : ఆకట్టుకున్న విద్యార్థుల మార్చ్ ఫాస్ట్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక పోలీస్ క్రీడా మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కార్యాలయం వద్ద ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించగా అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు, పోలీస్ సిబ్బంది జాతీయ పతాకానికి వందన సమర్పణ చేశారు. అనంతరం పోలీస్ క్రీడ మైదానంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మైదానంలో సువిద్య ట్యుటోరియల్ విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం స్వతంత్ర సమరయోధులు స్వతంత్ర భారతావని సాధన కోసం ఆంగ్లేయులతో చేసిన పోరాట పటిమను, వారి కృషిని పోలీసు అధికారులు కీర్తించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల్లో నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి, మనోవికాసం, దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు విద్యార్థులకు ఎస్సీసీ తరహాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు సువిద్య ట్యుటోరియల్ నిర్వాహకులు సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం ప్రతినిధి లంబోదర, శివమణి, ప్రశాంత్, బషీర్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

### తిలకించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ... ప్రముఖులు






అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, వాగా, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికాయి. అనంతరం గౌరవ వందనం చేశాయి. విన్యాసాలులో భాగంగా... మత్తుపదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆతర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం... అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా 8 నెలల శిక్షణ కూడా పొందాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ, డీఎస్పీల పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాగ్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, భీమ్లానాయక్, చాంద్ బాషాలు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు.

## భారత దేశ పౌరులుగా దేశాన్ని గౌరవించడం మనందరి బాధ్యత : తహసిల్దార్ ఫణి కుమార్



కనేకల్లు, మేజర్ న్యూస్ : భారతదేశంలో జన్మించడం మనందరి అదృష్టం అని భారతదేశ పౌరులుగా దేశం గర్వపడేలా పని ఏదైనా చేయాలని తహశీల్దారు ఫణి కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ పని కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ పని కుమార్ భారత దేశం త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. మహాత్ముల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా తహసిల్దార్ పని కుమార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం మనందరి బాధ్యత అన్నారు. భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరు తమవంతుగా దేశంపైన విశ్వాసం, ప్రేమ,గౌరవం ఉండాలన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్, నిత్యావసరాల పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఏడాది యూనిఫామ్, నిత్యవసరాలు అందజేస్తుందని, కార్మికులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, సర్పంచ్ మీనుగ లలిత తెలిపారు. ఆదివారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ యూనిఫామ్, నిత్యవసరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు, తవాళ్లు, చెప్పులు, యూనిఫామ్ తదితరాలను గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యులు మీనుగ రామాంజనేయులు, రవి తమ చేతుల మీదుగా వారికి అందచేశారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ 10నెలలకు సంబంధించిన నిత్యావసరాలను పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో 76వ గణతంత్ర వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో 76గణతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యం విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఒక దేశానికి రాజ్యాంగం అనేటువంటిది ఎంత ముఖ్యమో రాజ్యాంగం లేకపోతే ఆ దేశం యొక్క అభివృద్ధి ఉన్నతి ఎలా ఉంటుందో ఏ విధంగా పతనమవుతుందో అనే విషయాలను వివరంగా విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ప్రతి పౌరుడు రాజ్యాంగం గురించి తెలుసుకొని అందులో భారత పౌరులకు కల్పించిన హక్కుల గురించి ప్రస్తావిస్తూ అదేవిధంగా ప్రతి భారత పౌరుడు మన జాతికి చేయాల్సినటువంటి కర్తవ్యాలను బాధ్యతలను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు భారత రాజ్యాంగం గురించి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. మొదటి ద్వితీయ తృతీయ స్థానాలను పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మన భారతజాతిని ఉద్దేశిస్తూ మన జాతీయ పతాకాన్ని గురించి విద్యార్థులు ఉపాధ్యాయులు ఆలపించిన గీతాలు ఎంతో రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

### వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఎంపీపీ నారాయణరెడ్డి



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయము నందు ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన కార్యాలయం ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, 76వ రిపబ్లిక్ డే గణతంత్ర దినోత్సవాన్ని పైస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, స్థానిక ఎంపీటీసీ భర్త తోపుదుర్తి రామాంజనేయులు, ఇప్పేరు ఎంపీటీసీ రమేష్, ఈఓఆర్డి రాధాకృష్ణ, ఏపీవో తులసి ప్రసాద్, ఏవో కేశవ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు మరియు రైల్వే కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జ్ మంజుల, కోర్టు నందు న్యాయవాదుల సమక్షంలో గణతంత్ర వేడుకలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బివిస్ కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు, గాదిలింగప్ప పిజి.ఎస్‌బాబు, లక్ష్మీపతి, రవిశంకర్, ఆర్‌బడే సాబ్, సి వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు యూనిస్ అహ్మద్, గోపాల్ కృష్ణ, జె సురేష్ కుమార్, ఏపీపీ సుహాసిని, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతకాన్ని ఎగరవేసి అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. నాయకులు మాట్లాడుతూ 1950 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఇది 76వ గణతంత్ర దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది టీడీపీ నాయకులు అవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, దబ్బర లక్ష్మీనారాయణ, మనోహర, ఏర్రిస్వామి, ప్రభాకర్, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను తిలకిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

# స్వర్ణ అనంత సాధనే లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

అందరికీ నమస్కారం.. 76వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఈ వేడుకలలో పాల్గొనటానికి విచ్చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, పాత్రికేయులకు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలను కల్పిస్తూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన పవిత్ర రాజ్యాంగం పునాదిగా సమున్నతమైన, సుధృడమైన ప్రజాస్వామ్య సౌధాన్ని మనం నిర్మించుకున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, దేశ పౌరులుగా మన విధులు, బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించడం మనందరి కర్తవ్యమని, మన సంస్కృతి, విజ్ఞానం, ఆధ్యాత్మికతలు విశ్వవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మన సహనశీలత, సోదర భావం, మానవతా విలువలు అన్నిదేశాలకు ఆచరణీయమైనాయని, స్వర్ణ అనంత సాధించేందుకు గాను ఉద్యాన పంటలు, లైవ్ స్టాక్, రెనెవబుల్ ఎనర్జీ, పరిశ్రమలు, పర్యాటక రంగాలు గ్రోత్ ఇంజన్స్ గా గుర్తించామన్నారు. ఉద్యానవన పంటల అభివృద్ధిలో భాగంగా అరటి, మామిడి, టమోటా, చీని, మిరప పంటలను ప్రోత్సహిస్తూ క్లస్టర్ ఏర్పాటు చేశామని, లైవ్ స్టాక్ లో గొర్రెల పెంపకం, పాల ఉత్పత్తి, కోళ్ల పెంపకం లాంటి అంశాల అభివృద్ధికి దృష్టి సారించామని, రెనెవబుల్ ఎనర్జీ కింద సోలార్, విండ్ ప్రాజెక్ట్స్ తీసుకొస్తాం మరియు ఇంటింటికి సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ అమరుస్తామని, పరిశ్రమల ఏర్పాటులో భాగంగా కూడేరు వద్ద ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం మరియు రాప్తాడు వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ ను మరింత అభివృద్ధి చేస్తామని, టూరిజం అభివృద్ధిలో భాగంగా రిలీజియస్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్, ఎకో టూరిజం సర్క్యూట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ 76వ గణతంత్ర దినోత్సవ సంతోష సమయాన మన అనంతపురం జిల్లాను అన్నిరంగాలలో ముందంజలో ఉంచటానికి కృషిచేస్తూ.. జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలను ఆయన వివరించారు. గణతంత్ర దినోత్సవ శుభ దినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్న గౌరవ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి, పార్లమెంటు సభ్యు లకు, శాసనమండలి సభ్యు లకు, శాసన సభ్యులకు, ఇతర ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్న జిల్లా జడ్జికి, శాంతిభద్రతల పరిరక్షణలో అహర్ని శలు శ్రమిస్తున్న జిల్లా యస్.పి.కి, వారి సిబ్బందికి, ప్రభుత్వ అధికారులు, వారి సిబ్బందికి, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా ప్రగతిలో ప్రజల భాగస్వామ్యాన్ని గుర్తించి ప్రశంసించేందుకుగాను అనంత అవార్డు పేరుతో నూతనంగా వివిధ రంగాల్లో కృషిచేసిన సామాన్యులకు రిపబ్లిక్ డే



సందర్భంగా అవార్డులు ఇచ్చి సత్కరిస్తున్నాం. ఇందులో 10 కేటగిరీలో 30 అవార్డులను అందజేస్తున్నాం. అనంత ఆణిముత్యాలు కార్యక్రమాన్ని పునరుద్ధరించామన్నారు. ప్రభుత్వ ఆశయం మేరకు, ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పైసాను పారదర్శకంగా అట్టడుగున వున్న నిరుపేదల చెంతకు నేరుగా అందించడానికి, ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలను పేదల దరిచేర్చడానికి జిల్లాలో వున్న ప్రతిఒక్కరూ జిల్లా యంత్రాంగానికి సహకరించి, అభివృద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి త్రికరణ శుద్ధిగా కృషి చేయాలని మీకందరికీ నా హృదయ పూర్వక విజ్ఞప్తిచేస్తూ.. మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలుపుతూ సెలవు తీసుకుంటున్నానని తెలిపారు. అనంతరం వేదిక ముందు నుంచి పరేడ్ బృందం నిష్క్రమించగా, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ శాఖల పరిధిలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ ధరించడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా జిల్లాలో సేవలందిస్తున్న ఎన్జీవోలు, ప్రముఖులను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఫైర్ శాఖ నుంచి అగ్ని ప్రమాదాల గురించి రక్షణ, ఇతర అంశాలపై చేసిన ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. తదనంతరం జిల్లా కలెక్టర్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, సిపిఓ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఎస్డీసి శిరీష, డిపిఎం ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, బీసీ వెల్ఫేర్ ఈడి సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసం తలత, రియాజుద్దీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు ప్రజా ప్రతిని ధులు, ప్రముఖులు, తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపం వేదికగా ఉరవకొండ వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరశైవ సంక్షేమ సమాజం నియోజకవర్గ అధ్యక్షులు పాటిల్ నాగన్న గౌడ్, గౌరవ అధ్యక్షులు విశ్రాంత ఆర్డిటి ఉద్యోగి మల్లికార్జున, సంక్షేమ సమాజం కార్యదర్శి, పంచాయతీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, మిగతా సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాటిల్ నాగన్న గౌడ్, కార్యదర్శి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం భారత పౌరులకు అందించిన మౌలిక వసతులను కాపాడుకుంటూ, ప్రాథమిక విధులను తమ వంతు బాధ్యతగా నిర్వర్తిస్తూ, దేశాభివృద్ధికి, వీరశైవసంక్షేమ సమాజం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం గౌరవ సలహాదారు దేశాయి గంగాధర్, సహాయ కార్యదర్శి బొజ్జప్ప, కోశాధికారి దేశాయి వీరేష్, వీరశైవ సమాజం నాయకులు చంద్రిక మల్లికార్జున, రాజన్న గౌడ్, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి శంకర్ గౌడ్, రాకెట్ల మఠం వీరేష్ స్వామి, బసవేశ్వర యువజన సంఘం నాయకులు దేశాయ్ ప్రసాద్, దేశాయి ఎర్రి స్వామి, దేశాయి లోకేష్, దేశాయి చిన్నబండెష్, దేశాయి మహేష్, మేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్ఐ శివ, అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న**



బెళుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెళుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై శివ, జిల్లా అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు. మొదట స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు, కరస్పాండెంట్ కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం అగ్రస్థానంలో నిలవాలంటే ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఒక నిర్దిష్టమైనటువంటి పరిపాలన అందించాలనే ముఖ్యలక్ష్యంతో నాయకులు 1950 జనవరి 26న దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వకృత్వపు పోటీలలో, విద్యా ప్రగతి సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, సబ్ రిజిస్టర్ అధికారి విజయ్, హెడ్ కానిస్టేబుల్ శివశంకర్, ఉపాధ్యాయులు సంధ్య, భారతి, నాగవేణి, రషీద, మమత, శిరీష, సుకన్య, మాలశ్రీ, అఖిలభాను, ఎర్రిస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రవికాంత్ రమణ సేవ తత్పరతకు ఉత్తమ పురస్కారం..

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా**



అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి: రవికాంత్ రమణ సేవ తత్పరతకు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. ఆయన చేసిన విశేష సేవలను గుర్తించిన ప్రభుత్వం భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయనకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేసింది. ఆదివారం స్థానిక పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. రవికాంత్ రమణ తన సతీమణి మీనాక్షమ్మ పేరిట అనేక మందికి కంటి వైద్య పరీక్షలు ఆపరేషన్లు చేయించారు. అలాగే వందలాది మందికి అన్నదానం చేశారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించారు. ఈ సందర్భంగా రవికాంత్ రమణాను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పలువురు నగర ప్రముఖులు రవికాంత్ రమణాకు శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయ పోరాటం కోసం సిద్ధం కండి

**ఉమ్మడి అనంతపురం జిల్లాల దళిత సంఘాల నాయకులకు పిలుపు**



అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం ఉమ్మడి జిల్లాలో అనేక సంవత్సరాలుగా దళితల కోసం నిరంతరం పని చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు గుడిసె దేవానంద్ కుటుంబం పై రాజకీయ కక్షలు మానుకోవాలని వారి అభివృద్ధికి రాజకీయ పార్టీలు ,కూటమి ప్రభుత్వం సపోర్ట్ చేయాలని కేసులు పున: పరిశీలించని ఎస్సీ సంఘాల నాయకులు ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణ స్వామి డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీస్ ఉన్నత అధికారులను సోమవారం కలిసి న్యాయం చేయాలని కోరుతామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణ స్వామి, జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు బీకేఎస్ ఆనంద్, ఎస్సీ /ఎస్టీ ఐక్యవేదిక యం శాంతకుమార్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, దళిత సేన నాయకులు ,రామాంజనేయులు ,ఎంఆర్పీఎస్ రామకృష్ణ, అప్ప జిల్లా అధ్యక్షులు మద్దాలచెరువు వెంకీ పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ఘనంగా ఘంటసాల సంగీత విభావరి

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తెలుగు పాటలలో ఘంటసాల పాటకు ప్రత్యేకత ఉందని జెసి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలతో నేటి యువతకు ఘంటసాల పాట యొక్క మాధుర్యాన్ని పరిచయం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్ రెడ్డి తో పాటు గాన గంధర్వుడు చంద్ర తేజ శ్రీవాణి పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో 76వ గణతంత్ర వేడుకలు

**జెండా ఆవిష్కరించిన డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్**



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ పటానికి పూల హారాలు సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవము యొక్క ప్రాముఖ్యతను భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను పిల్లలకు తెలియజేశారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను విధులను తెలియజేశారు. బ్రిటీష్ వలస పాలన నుంచి భారతదేశం స్వతంత్రం పొందుతున్న తరుణంలో మన దేశాన్ని మనం ఎలా పరిపాలించుకోవాలన్న ఆలోచనల నుంచి రూపుదిద్దుకున్నదే రాజ్యాంగం అని తెలిపారు. మండల సర్వేయర్ అయేషా సిద్దికి మాట్లాడుతూ,, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రెండవ లిఖిత రాజ్యాంగం అని, రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించు కోవాలని పిల్లలకు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు కూడ దేశ నాయకుల గురించి భారత రాజ్యాంగం గురించి ప్రసంగించారు. విద్యార్థులకు అతిధుల ద్వారా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సూరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, వీఆర్వోలు రమేష్, లింగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హెచ్చెల్సీకి అదనపు జలాలు..

### ఫిబ్రవరి మొదటి వారం వరకు సాగునీరు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** తుంగభద్ర ఎగువ కాలువకు మరో టి.ఎం.సి నీటిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు అదనంగా ఓ టీఎంసి నీటి మళ్లింపునకు ఈఎన్సీ వెంకటేశ్వరరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఓ ప్రకటనలో వివరించారు. ఈ ఏడాది నీటి వాటా ఈ నెల 27వ తేదీ నాటికి ముగియనుండగా, తాజా కేటాయింపుతో ఫిబ్రవరి మొదటి వారం వరకు తుంగభద్ర ఎగువ కాలువకు నీరందనున్నట్లు తెలియచేశారు. ప్రధాన కాలువ ఆయకట్టు పరిధిలో సాగులో ఉన్న పంటలను కాపాడటంతో పాటు వేసవిలో తాగునీటి కోసం పీఎబిఆర్ కుడికాలువ పరిధిలో చెరువులకు నీరు ఇవ్వటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కనేకల్లు చెరువు కింద రెండో పంట సాగుకు నీరందనుందని తెలిపారు. ఆయకట్టు పరిధిలో సాగునీటి కొరత, పీఎబిఆర్ చెరువులకు నీటి సరఫరా అంశాన్ని ఇటీవల ఫోను ద్వారా ఈఎన్ సి దృష్టికి తీసుకెళ్లినట్లు కాలవ పేర్కొన్నారు. ఈ ఏడాది హెచ్చెల్సీ వాటా కింద టీబి బోర్డు 30.354 టి.ఎం. సి.ల నీటిని కేటాయించిందన్నారు. దానికి తోడు కేసీ కెనాల్ వాటాలో తొలిదశలో రెండు టీఎంసీ లు మళ్ళించగా, తాజాగా మరో టిఎంసీ మంజూరు చేస్తూ తుంగభద్ర బోర్డ్ కార్యదర్శికి మన ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. దీంతో ఈ ఏడాది ఎప్పుడూ లేనంత గరిష్టంగా 33.345 టి.ఎం.సి.ల నీటి కేటాయింపులు దక్కినట్లయిందని కాలవ వివరించారు.

# విద్యా శిఖరం జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం



**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** విద్యారంగంలో విశేష సేవలు అందించిన విద్యా శిఖరం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు కు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. ఇప్పటివరకు ఆయన 33 పీహెచ్డీలు పూర్తి చేశారు. లో కాస్ట్ హౌసింగ్ పై విశేష పరిశోధన, రూ. మూడు కోట్ల విలువచేసే రీసర్చ్ ఫండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశారు. 200లకు పైగా జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో గణనీయమైన ప్రగతి కనబరచడంతో ఆయనకు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవల పురస్కారాన్ని అందుకున్న అవుట్ పోస్ట్ పోలీసులు

### ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్





**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవల పురస్కారాలను ఆదివారం అందించారు. నగరంలోని పోలీస్ పరేడ్ క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అత్యుత్తమ సేవలను అందించిన పోలీస్ అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ దేవానంద్, హెూంగార్డు అబ్దుల్ సుభాన్ లకు జిల్లా ఎస్పీ జగదీష్ ఉత్తమ సేవల ప్రశంసా పత్రాలను అందజేశారు. అవుట్ పోస్ట్ పరిధిలో వారు అందిస్తున్న సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. వారి సేవలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారిని అందరూ ప్రత్యేకంగా అభినందించారు.

## తోపుదుర్తి మహేష్ రెడ్డి మరణం వెనుక

# చాలా అనుమానాలు ఉన్నాయి

### గత కొన్ని రోజులుగా ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నాడు

**ఈ క్రమంలో మహేష్ రెడ్డి రైలు పట్టాలపై శవమై కనిపించడం అనుమానాలకు తావిస్తోంది**

**దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలి.. పరిటాల శ్రీరామ్**





**రామగిరి,మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రా మానికి చెందిన తోపుదుర్తి మహేష్ రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయని ధర్మవరం ని యోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమలదొడ్డి-నాగిరెడ్డిపల్లి మార్గంలో ఉన్న రైల్వే పట్టాలపై తోపుదుర్తి మహేష్ రెడ్డి శవమై కనిపించడం తీవ్ర సంచలనం రేపింది. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ అనంతపురం ప్రభుత్వా సుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకొని. మహేష్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మహేష్ రెడ్డి తల్లిదండ్రులను ఓదార్చారు. యువకుడు, ధైర్యవం తుడైన మహేష్ రెడ్డి మరణం చాలా బాధాకరమని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. 2019 తర్వాత తోపుదుర్తి మహేష్ రెడ్డి తనను కలిశాడని.. అప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరులు అతన్ని టార్గెట్ చేశారన్నారు. వారి భూములు విషయంలో లేని సమస్యలు సృష్టిం చి ఇబ్బందులు పెట్టారన్నారు. అక్రమంగా కేసులు పెట్టి చాలాసార్లు కొట్టా రన్నారు. ఆ క్రమంలో తన పేరు చెప్పాలని ఎన్ని సార్లు ఒత్తిడి తెచ్చినా మహేష్ రెడ్డి ధైర్యంగా నిలబడ్డారన్నారు. గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి మహేష్ రెడ్డితో అతని తండ్రికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడన్నారు. ఇందుకు ఫేస్ బుక్ లో ఉన్న కొన్ని పోస్టులే సాక్ష్యం అన్నారు. ఈ క్రమం లోనే అతను రైలు పట్టాలపై శవమై కనిపించడం చాలా అనుమానాలకు తావిస్తోందన్నారు. అయితే దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహేష్ రెడ్డి మరణానికి వేరే కారణాలు ఉన్నాయని చెప్పే ప్రయత్నం కూడా చేస్తున్నారన్నారు. కానీ పోలీసులు దీనిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మహేష్ రెడ్డి మరణంతో తోపుదుర్తి గ్రామం తో పాటు నియోజకవర్గంలో ప్రతి ఒక్కర్నీ కలచివేసిందన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులు తమ సొంత గ్రామానికి చెందిన యువకునిపై ఇలా కక్ష గట్టడం దుర్మార్గమన్నారు. మహేష్ రెడ్డికి కూడా వారి పిల్లలకు ఉన్న వయసు ఉంటుందని.. వారి కళ్ల ముందే పుట్టి పెరిగాడని.. అలాంటి వ్యక్తి విషయంలో కక్ష కట్టి వేధించడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో ఎస్పీని కలుస్తామని అవసరమైతే.. ఉన్నత స్థాయిలో ఫిర్యాదు కూడా చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.








## జిల్లాను అన్నిరంగాలలో

# అగ్రస్థానంలో ఉంచుతాం..

▸▸ మొదటి పేజీ తరువాయి



అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు ఆంధ్రప్రదేశ్ చిత్రపటంలో ప్రత్యేక స్థానం ఉందని, అమూల్యమైన ఆధ్యాత్మిక, సామాజిక సేవల ద్వారా మొత్తం ప్రపంచాన్నే పుట్టపర్తికి రప్పించిన ఆధ్యాత్మిక గురువు శ్రీ సత్యసాయి బాబా నడయాడిన నేల ఇది అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఆదర్శవంతమైన వ్యవసాయ పద్ధతులకు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చారిత్రక, ఆధ్యాత్మిక, శిల్పకళా వైభవానికి, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తోందని,ప్రాచీన కళల కాణాచిగా విరాజిల్లుతోందని ,మానవాళికి మంచిని బోధించిన అమృత మూర్తులు నడయాడిన పవిత్రమైన నేల ఇది అన్నారు .ఇక్కడ ప్రాచీన కళలు, సాంస్కృతిక వైభవం, పర్యాటక విశేషాలు, పురాతన ఆలయాలు ఎన్నో ఉన్నాయని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను, లేపాక్షి, పెనుకొండ గగన్ మహల్, బాబయ్య స్వామి దర్గా, పుట్టపర్తి ప్రశాంతి నిలయం, కదిరి ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయం, ప్రజా కవియోగి వేమన సమాధి, తోలు బొమ్మలు, కియా పరిశ్రమ, హిందూపురం హ్యాండ్లూమ్స్, ధర్మవరం పట్టు... ఇలా ఎన్నో విశేషాలు అడుగడుగునా అగుపిస్తాయన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించి ప్రతి ఆర్థిక సంవత్సరానికి జిడిడిపి లో 15% పెరుగుదలను సాధించుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేయడమైనదన్నారు. జిల్లాలో 2022-23 లో ఉన్న తలసరి ఆదాయం 1,98,880 నుంచి 2028-29 సంవత్సరము నాటికి తలసరి ఆదాయం 4,32,189 సాధించడానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు.













## మామూళ్ల దందా

# బయటపెట్టిందెవరు..?

▸▸ మొదటి పేజీ తరువాయి

మీడియాకు ఎవరు సమాచారమిచ్చారన్న దానిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ఆరా తీస్తున్నారు. గుట్టుగా జరుగుతున్న ఈ వ్యవహారాన్ని ఎవరు బయటకు తీసుకొచ్చారని గ్రూపులలో సందేశాలు పంపించి అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన తప్పు పనిని కప్పి పుచ్చి తప్పు చేసిన వ్యక్తిని వెనకేసుకొస్తూ పైకి మాత్రం విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. జూనియర్ డాక్టర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ను వెనకేసుకొస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు మరోసారి హాట్ టాపిక్ గా మారింది. మామూలు దందా విషయం ఎవరు బయటపెట్టారని అధికార యంత్రం ఆరా తీయడం.. అనుకున్నట్టుగానే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతితోనే సీనియర్ అసిస్టెంట్ ఈ పని చేస్తున్నాడన్న దానికి బలం చేకూర్చేలా ఉంది. సత్యసాయి జిల్లాలో ఉన్న సమస్యలను 15 రోజులలోపు పరిష్కరిస్తామని జిల్లా వైద్య శాఖ అధికారి మేజర్ న్యూస్‌కు చెప్పడం జరిగింది. కానీ అంతలోపే జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న అధికారులు సమస్యను పరిష్కరిస్తామన్నారు. సమస్య చెప్పిన వారిపై వాట్సప్ గ్రూపుల ద్వారా వ్యక్తిగత పరిచయాల ద్వారా వ్యక్తులను కనుక్కోవడం ఎంతవరకు సమంజసమని జూనియర్ డాక్టర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న అధికారులపై డిఎంహెచ్వో చర్యలు తీసుకొని ఆరోగ్య శాఖ పై నమ్మకం పెంచాలని వైద్యులు కోరుతున్నారు.

## ఉత్తమ ఎంపీడీఓగా నిర్మలకుమారి ఎంపిక



శింగనమల,మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓగా శింగనమల మండల ఎంపీడీఓ నిర్మల కుమారి ఎంపిక య్యారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకు శింగనమల ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న నిర్మల కుమారి ఉత్తమ ఎంపీడీఓ గా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందించారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీఓ నిర్మల కుమారి కి శింగనమల మండల ఎంపీపీ యోగేశ్వరి, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఈఓఆర్డీ వెంకట లక్ష్మమ్మ, ఏపీఓ శ్రీదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామి సిబ్బంది ఎంపీడీఓ నిర్మలకుమారి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రొళ్ల పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవం



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఏఎస్ఐ బాలాజీ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను చట్టాలను కాపాడుకుని మన విధులను నిర్వహిస్తూ మన దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న వార్డెన్ సికిందర్ బాష



అగళి మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పుట్టపర్తి పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అగళి మండలం బిసి బాలుర హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వర్తిస్తున్న సికిందర్ భాష ఉత్తమ అవార్డుతో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ హాస్టల్ లో చదివే విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రావడంతో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించింది. మండలంలో పేరు సంపాదించుకున్న వార్డెన్ కు ఈ ప్రశంసా పత్రం రావడంతో స్థానిక సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న సిడిపిఓ



కదిరి, మేజర్ న్యూస్: కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాల ద్వారా ఉత్తమ సేవలను సిడిపిఓ రాధిక అందించారు. సిడిపిఓ సేవలను గుర్తిస్తూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ సేవాధికారిణిగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ప్రశంసా పత్రం అందుకున్న సిడిపిఓ కు ప్రాజెక్టు పరిధిలోని సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సచివాలయ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఉత్తమ సేవలు అందించడం పై ముగ్గురు సచివాలయ ఉద్యోగులు 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ చేతుల మీదుగా ప్రసంతా పత్రాలు అందుకోవడం జరిగింది. మండలంలోని నల్లమాడ-1, సచివాలయం, వేళ్ల మద్ది సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు మౌనిక, కరీం, పాత బత్తలపల్లి వెల్ఫేర్ ఆక్సిడెంట్ మల్లికార్జున కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది. ఉత్తమ సేవ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్న వారిని ఎంపీడీవో ఆజాద్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, తోటి ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.



## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే రాజ్యాంగ పీఠిక మూలసూత్రం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ రాజ్యాంగ మూలసూత్రమని రాజ్యాంగ విలువల పరిరక్షణ దేశాభ్యుదయానికి దోహదం కలిగిస్తుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ స్పష్టం చేశారు . ఆదివారం 76 వ గణతంత్రదినోత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తి కోర్టు ప్రాంగణంలో ఉదయం న్యాయవాదులు కోర్టు సిబ్బంది సమక్షం లో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన పిదప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జడ్జి రాకేష్ ప్రసంగిస్తూ ,రాజ్యాంగ విలువల పరిరక్షణ దేశాభ్యుదయానికి దోహదం కల్గిస్తుందని స్పష్టం చేశారు . ఈ సందర్భం లో న్యాయం వేరు ధర్మం వేరని విశదీకరించిన ఆయన నైతిక విలువలు .ధర్మాచరణ పౌరుల జీవితం లో భాగస్వామ్యం కావాలని అభిలషించారు. రాజ్యాంగ రూపొందించిన చట్టాలకు లోబడి తీర్పులుంటాయని ధర్మం సత్యవాక్కును ప్రతిబింబిస్తుందన్నారు . సుపరిపాలన అందించే దిశగా విలువల తో కూడిన రాజ్యాంగాన్ని మనకు పెద్దలు చేరువచేసారన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లో వాటి మూల సూత్రాలను జాతి పాటిస్తే మరింత ఉజ్వల స్థితికి చేరువవుతామని అభిలషించారు .న్యాయవాదులు కక్షిదారుల మన్ననలు పొందేలా పనిచేస్తే వృత్తిలో రాణిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ ప్రెసిడెంట్ గంగిరెడ్డితో పాటు న్యాయవాదులు అథావుర్ రహమాన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి నిదిమామిడి శ్రీనివాసులు లెక్కల యదుభూషన్ వెంకట రమనప్ప . కృష్ణమూర్తి లెక్కల కృష్ణప్రసాద్. చల్లా చంద్రశేఖర్ ఇందిర. . నాగేంద్ర హరికృష్ణ నాగార్జున జానకంపల్లి శ్రీనివాస్ మౌనిక తో పాటు కోర్టు క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ సివిల్ క్లర్క్ అశ్వర్తనారాయన తో పాటు కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుడిని వరించిన పద్మశ్రీ..మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** 1994 సంవత్సరంలో జూలై 7వ తేదీ న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి, ఎస్సీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ కోసం 30సంవత్సరాల పాటు నిస్వార్థంగ, రాజీలేకుండా, అలుపెరుగని పోరాటలు చేసిన ఘనుడు, దివ్యాంగులు, వితంతువుల హక్కుల కోసం మరియు గుండె సంబంధిత వ్యాదుల బారిన పడిన రోగుల పక్షాన సైతం ప్రభుత్వాల పై ఉద్యమించిన ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాన్యశ్రీ మందకృష్ణ నిస్వార్థ సేవలకు గాను ప్రజా వ్యవహారాల విభాగంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు కి ఎంపికైన శుభ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హిందుపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలతో నివాళులు అర్పించారు. తధానంతరం కేకు కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. యావత్ దళిత జాతి హర్షం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు సతీష్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరాములు, రమణ, నరసింహులు, నరసింహులు, నాగార్జున, సుమో శీనా, టైలర్ గంగాధర్, మేళాపురం నాగన్న, సడ్లపల్లి నాగరాజు, సింగిరెడ్డిపల్లి నాగరాజు, విక్కీ, జైభీమ్ పార్టీ ఊటకూరు నాగరాజు, మలుగురు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

పామిడి, మేజర్ న్యూస్ 76వ,గణతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీధర్ మూర్తి, డిప్యూటీ తహశీల్దారు లక్ష్మినారాయణరెడ్డిల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీకి, రాజ్యాంగనేత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు ఈసందర్బంగావారు మాట్లాడుతూ 1947, ఆగష్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందే గాని,1950 దశకంలో రాజ్యాంగ పరంగా దేశానికి సార్వభౌమాధికారం జనవరి 26న, ప్రకటించారని అసలుసిసలైన స్వాతంత్ర్యం ఈరోజున వచ్చిందన్నారు.దీనికోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేయడంతో బ్రిటిష్ వారి పాలనలోని బానిసత్వం నుండి విముక్తి పొంది స్వేచ్ఛగా, సమానత్వంగా, సార్వభౌమాధికారాలాతో జీవిస్తున్నామన్నారు.ప్రాణత్యాగాలతో అమరులు సాధించినందుకు ఆనాటినుండి ప్రతి సంవత్సరం ఈ రోజున జెండా వందనం సమర్పిస్తున్నామని, వారి పోరాట పటిమను, త్యాగాలను ఎప్పటికీ మరువకుండా నెలనెలా జీతాలు తీసుకుంటున్నందుకు బాధ్యతాయితంగా తమ,తమ కర్తవ్యాలను, విధులను నిర్వహించాలన్నారు. ఎన్నడూలేని విదంగా అధికారులు,కార్యాలయపు సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొనడంవిశేషం.అలాగే అన్ని ప్రభుత్వశాఖల కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో తదితర అన్ని కార్యాలయాల్లో ఆకార్యాలయం ఉన్నతాధికారుల ఆద్వర్యంలో జెండాను ఆవిష్కరించి రిపబ్లిక్ డే ను పండుగలవలే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.



## బుక్కపట్నం మండలంలో ఘనంగా రిపబ్లిక్ డే



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ షాబుద్దీన్ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి తేరు కూడలి నందు మానవహారంగా ఏర్పడి జాతీయ జెండాలతో రెపరెపలాడిస్తూ, విద్యార్థినిలతో దేశభక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ అంబరాన్ని అంటే విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండలం తాసిల్దార్ షాబుద్దీన్, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, పిడి నాగరాజు గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు , విద్యార్థులు పాల్గొన్నారు

## నిసార్ అహ్మద్ మృతికి ఎమ్మార్పీఎస్ నాయకుల నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలు నుంచి నేటి వరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో కీలకపాత్ర పోషించిన తాడిపత్రి నిసార్ మహమ్మద్ హాజన్ మృతికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఆదివారం నగరంలోని ఎర్రనేల కొట్టాలలో నిసార్ అహ్మద్ మహాజన్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటాలలో నిసర్ అహ్మద్ ఎంతో చురుకుగా పాల్గొనేవాడని, ఆయన మృతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మధు మాదిగ, బీసీ ఆర్ దాస్, కదిరప్ప, హరి గోపాల్, బండారు రామాంజనేయులు, మహిళా విభాగం స్వతంత్ర కుమారి పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం





ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ జండా ఆవిష్కరణ గావిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకల యొక్క ప్రాధాన్యతను వివరించారు. అనంతరం బాలికల హాస్టల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విధులలో మంచి ప్రతిభ కనబరిచిన ఉద్యోగులందరికీ ప్రశంస పత్రాలతో పాటు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో నటరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కచర్ల లక్ష్మి జండా ఆవిష్కరణ గావించారు. అనంతరం చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గణతంత్ర వేడుకల యొక్క దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వారికి బహుమతులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిపిఆర్ఓ పెనుబోలు విజయభాస్కర్ ఇంజనీరింగ్ ఈఈ సాయికృష్ణ, కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు..

**-తినుబండారాలతో ఆకలి తీర్చుకున్న విద్యార్థులు!!**

చెన్నె కొత్తపల్లి,మేజర్ న్యూస్: విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ పథకాలు నిర్లక్ష్యం వల్ల పేద పిల్లల పాలిట శాపంగా మారింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్ లో ఆదివారం మధ్యాహ్నం భోజనం పెట్టకపోవడంతో ఈ విషయం పై అధికారుల దృష్టికి వెళ్ళింది. దీంతో పై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు ఆర్డీవోనూ విచారణకు కోసం హాస్టల్ కు పంపించారు అక్కడ హాస్టల్ విద్యార్థులతో ఆర్డిఓ మాట్లాడారు. విద్యార్థులతో రిపోర్టు తీసుకుని ఆర్డిఓ వెళ్లి పోయారు. ఈ హాస్టల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు కు బిసి బాయ్స్ హాస్టల్ కు భోజనానికి వెళ్లేవారు. ఆదివారం రిపబ్లిక్ డే కార్యక్రమం అనంతరం స్కూల్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం బీసీ బాయ్స్ హాస్టల్ కు వెళ్లారు. భోజనం లేదు మీ స్కూల్లోనే భోజనం చేసి పెడతారు అక్కడే భోజనం చేయండి అని హాస్టల్ వార్డెన్ విద్యార్థులను వెనక్కి పంపించారు .విద్యార్థులు చేసేది లేక వారి వద్ద ఉన్న డబ్బులతో ఉన్నట్లు తినుబండారాలు కొనుక్కొని తిని ఆకలి తీర్చుకున్నారు. కొంతమంది విద్యార్థుల దగ్గర డబ్బు లేక పస్తులు ఉన్నారు. హాస్టల్ వార్డెన్ ప్రవర్తన సరిగా లేదని గతంలో కూడా ఆర్డీవోకు ఫిర్యాదు చేయడం జరిగిందని స్థానికులు అంటున్నారు. హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు



**డీఎస్పీ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న నూతన డీఎస్పీ హేమంత్ కుమార్.**

**-పోస్ట్ మాస్టర్ ఆధ్వర్యంలో రిటైర్ ఉద్యోగులు, ఏజెంట్లకు సన్మానం**

**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టల్ శాఖలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణతో పాటు ఆ శాఖ పోస్టాస్టర్ వేదాంతులు, అసిస్టెంట్ పోస్టాస్టర్ మణికంఠ ఆధ్వర్యంలో రిటైర్డ్ సిబ్బందితోపాటు 65 సంవత్సరాలు దాటిన ఏజెంట్లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మహేశ్, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ కాచర్ల లక్ష్మీ, కమిషనర్ ప్రమోద్ కుమార్, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జీ గీతావాణి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హేమంత్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ నాగేంద్రప్రసాద్.. టూటౌన్ సీఐ రెడ్డప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఆర్టీసీ డిపోలో డిఎం సత్యనారాయణ, ప్రభుత్వాస్పత్రిలో సూపర్ డెంట్ మాధవి, డాక్టర్లు, ఎన్జీ హోమ్ కార్యాలయంలో ఎన్జీవో అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు పెనుగోలు శంకర్, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అంజలి సౌభాగ్యవతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయి మనోహర్, ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్వో నటరాజన్, బి ఎస్ ఆర్ పాఠశాలలో హెడ్మాస్టర్ రాంప్రసాద్, రైల్వే బాయ్స్ హై స్కూల్ నందు హెడ్మాస్టర్ పద్మ, రైల్వే గర్ల్స్ హై స్కూల్ నందు హెచ్ఎం మేరీ వర కుమారి, సుందరయ్య నగర్ పాఠశాల లో హెడ్మాస్టర్ మరియు సానే రవీందర్ రెడ్డి పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని చాలా ఘనంగా పతాకావిష్కరణ గావించిరి.

## కస్తూర్బా గాంధీ గర్ల్స్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ధర్మవరం టీం సభ్యులు నేడు సత్య సాయి జిల్లా, మోటుమర్ల వద్దనున్న కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయంలో నేడు రిపబ్లిక్ డే సందర్భంగా 76వ గణతంత్ర దినోత్సవ జాతీయ జెండా వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సౌత్ జోనల్ ప్రెసిడెంట్ గోర్తి భారతీదేవి మరియు నేషనల్ పిఆర్ఓ ఆర్‌టిఐ చింత వెంకటరమణ విచ్చేయడం జరిగినది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమరైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తరపున విద్యార్థినులకు మానవ హక్కుల విధులను గురించి చర్చించడం జరిగినది. అలాగే విద్యార్థులు అడిగి వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకొన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చట్టా. రవివర్ధన్, ధర్మవరం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్. అప్సర్, శామీర్, ఆంధ్రప్రదేశ్ మీడియా సెల్ ప్రెసిడెంట్ నరేష్, ఏసీబీఐ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ చందు, టౌన్ సెక్రెటరీ. శ్రీ లక్ష్మి, టీం సభ్యులు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## దేశాభివృద్ధికి కృషి చేద్దాం.. ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కు లను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ దేశాభివృద్ధికి కృషి చేద్దాం అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలం లోని వెంకటాపురం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం..

**-ముప్పాల పరమేష్**



**రామగిరి మేజర్ న్యూస్:** మన స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అసువులు బాసిన సమర యోధుల త్యాగాలను స్మరించుకుందాం అని రామగిరి లెవెన్ నాట్ ఫోర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పాల పరమేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని విద్యుత్ కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమరయోధులు గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్స్ పణిరాజ్ చౌదరి, పేరూరు లైన్మెన్ గోపాలకృష్ణ ,ముత్యాల నాయక్, గణేష్, రఫీ, ముత్యాలప్ప, సురేష్, ముత్యాలన్న, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యంయండిఏ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యంయండిఏ ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు రోషన్ జమీర్ నియోజకవర్గ అధ్యక్షులు దాదా పీర్ ఆధ్వర్యంలో యంయండిఏ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది మనమందరం గర్వించాల్సిన రోజునీ స్వాతంత్ర్యం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరినీ బాధ్యతను తెలపడం గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోషన్ జమీర్, దాదా పీర్, ఫారుక్, షామీర్ కలీమ్, జిలాన్ బి, మొబీనా భాను, పర్వీన్, శాతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు ప్రభుత్వ, పాఠశాలలో 76వగణతంత్ర దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల ను స్మరిం చుకున్నారు. స్థానిక గ్రంథాలయంలో అధికారి నాగరాజు జెండాను ఎగరవేసి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన త్యాగమూర్తులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, శంకర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, పూల గంగాధర్, వెంకటాచలం, కాటేపల్లి నరేష్, ముంతాజ్ ,లక్ష్మీదేవి, రామాంజనమ్మ, వడల చంద్రారెడ్డి, భజంత్రీ శంకర, జెకె జగన్మోహన్, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 76వ రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన వేదికపై ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి ఎస్ఎంసి చైర్మన్ శివలింగ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎప్పటిలాగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పాఠశాల ఆవరణం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ రిపబ్లిక్ వేడుకలకు ముఖ్య అతిథిగా వెంకట్రాంరెడ్డి రావడం జరిగింది. ఈయనతో పాటు హై స్కూల్ స్థలదాత కూడా పాల్గొన్నారు అనంతరం ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి మాట్లాడుతూ నేడు మనం మన మొదటి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నప్పటి నుండి ఎంత దూరం వచ్చామో తిరిగి చూసుకోవచ్చు ఓటు హక్కు ,విద్య , స్వేచ్ఛ హక్కు ఉంది. మనం రాజ్యాంగం యొక్క ఆదర్శాలను కూడా చూడవచ్చు - న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అలాగే సౌభ్రాతృత్వం. ఈ విలువలే భారతదేశాన్ని ఇంత బలమైన ప్రజాస్వామ్య దేశంగా మార్చాయి అని సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవం..



మడకశిర మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి అంగన్వాడీ కేంద్రం వద్ద అంగన్వాడీ కార్యకర్త సవితమ్మ చిన్నారులతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు మన జాతీయ జెండా పట్టుకొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలతో పాటు చిన్నారులు వారి తల్లులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## చీపులేటి ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి ప్రాథమిక పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ ఉపాధ్యాయులు నరసింహ మూర్తి ఉపాధ్యాయిని అంజలి , పాఠశాల విద్యార్థులతో కలిసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి యొక్క భారతీయుని ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం భారతదేశ ప్రజలందరికీ ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రొళ్లలో 76వ గణతంత్ర దినోత్సవం



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ,పేరెంట్స్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు , ఇతర విషయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## ఉత్తమ స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అవార్డు అందుకున్న హనుమంత రాయప్ప



రొళ్ల మేజర్ న్యూస్:76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో భారతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు అనంతరం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ అత్యుత్తమైన సేవలు అందించిన వారికి కలెక్టరు ఎస్పీ రత్న ప్రజా ప్రతినిదులు ఉత్తమ అవార్డులు బహుకరించారు. ఈ సందర్భంగా మడకశిర స్పెషల్ బ్రాంచ్ పోలీసుగా సంవత్సరకాలం పాటు ఉత్తమమైన సేవలు అందించిన కానిస్టేబుల్ హనుమంతరాయప్ప కలెక్టర్ , ఎస్పీ రత్న చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న హనుమంతరాయప్ప కు పోలీస్ డిపార్ట్మెంట్, కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు గౌరవ అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు



అగళి మేజర్ న్యూస్:76 వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అగళి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలో ఉత్తమ సేవలందించిన అధికారులను ప్రభుత్వం గుర్తించి అవార్డులు ప్రశంసాపత్రాలను అందజేసింది. ఈ నేపథ్యంలో అగళి మండలం తహసిల్దార్ సుబ్బారావు అత్యుత్తమ పనితీరు కనబరచి ఉత్తమ తహసిల్దార్ అవార్డును కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అందుకున్నారు. అగళి బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ హాస్టల్ వార్డెన్ అవార్డును అందుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గుర్రన్న వృత్తి పట్ల అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అవార్డును స్వీకరించారు. కొమరేపల్లి పంచాయతీ సచివాలయం సెక్రటరీ గ్రేడ్ 5 రమ్య విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ సెక్రెటరీ అవార్డును అందుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అమృతవల్లి సేవలకు కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డును అందుకున్నారు. సర్వ శిక్ష అభియాన్ వారిచే అగళి ఎమ్మార్సీ కార్యాలయంలో పనిచేస్తున్న మెసెంజర్ మల్లేష్ కు ఉత్తమ మెసెంజర్ అవార్డును కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అందుకున్నారు.





ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఏపీవో శివన్నకు ఉత్తమ ఏపీవోగా అవార్డును, కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉపాధి హామీ పథకంలో నరసాంబోధి టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దేవగిరి ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డును కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధికారులకు ఆయా శాఖలో పనిచేస్తున్న తోటి అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ. ప్రైవేటు కార్యాలయాలు యందు 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈవో రామకృష్ణ నేతృత్వంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై మక్బూల్ బాషా, కస్తూర్బా పాఠశాల యందు ఎస్ఓ శిరీష, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,మోడల్ స్కూల్ యందు ప్రిన్సిపల్ రాణా ప్రతాప్ నాయక్, గ్రంథాలయం యందు అధికారి ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కల్పనా రెడ్డి, సిడిపిఓ కార్యాలయం నందు అధికారి గంగ రత్నమ్మ, సచివాలయాల్లో కార్యదర్శి నేత్రుత్వంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి. గణతంత్ర దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల గౌరవం భక్తిని చూపాలని, స్వాతంత్ర సమరయోధులు, నడిచిన బాటలో ముందుకెళ్తే



దేశ సమగ్రతపై రాబోయే తరాలకు అభివృద్ధి బాట తో పాటు క్రమశిక్షణతో కూడిన సమాజమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవి నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, మండల సర్వే అధికారిణి చందన, వీఆర్వోలు నీలకంఠారెడ్డి, నిర్మల, జ్యోతి, సర్వేయర్లు, శ్రీనివాసులు, అరవింద్, ఇమ్రాన్, కంప్యూటర్ ఆపరేటర్ రవి, సిబ్బంది పతి రవి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తహసీల్దార్ ఆఫీస్ నందు తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీపీ రాము, ఎంపీడీవో అంజనప్ప, ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ గోపాల్ నాయక్, కస్తూరిబా పాఠశాల నందు ఎస్ ఓ రిహాన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఆనాటి ఉద్యమ చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ వ్యాపారం కోసం దేశంలో ప్రవేశించి, వనరులు దోచుకోడానికి నిశ్చయించుకొని, దేశంలో అనైక్యతను ఆసరాగా తీసుకుని ఆంగ్లేయులు భారత దేశంపై పట్టు సాధించారు. 'విభజించు పాలించు' అనే విధానం అవలంభించి దేశాన్నిహస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలకు పైగా ఆంగ్లేయుల పాలనలో ఉన్న భారత మాతకు సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించిందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోనే స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యోగానంద రెడ్డి జేఈ శ్రీనివాసులు ఈ ఓ ఆర్ డి దామోదరమ్మ బా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గో మాసోత్సవాలు విజయవంతం చేసిన శ్రీనివాసులుకు అవార్డు



కదిరి, మేజర్ న్యూస్: ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ నందు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కార్గో డోర్ డెలివరీ మాసోత్సవ ములలో నిర్దేశించిన లక్ష్యం ను దాటి 144 శాతం తో డోర్ డెలివరీలు చేయించిన కదిరి డిపో మార్కెటింగ్ సూపర్వైజరు ఈడిగ శ్రీనివాసులు సేవలకు గణతంత్ర దినోత్సవం సందర్భముగా కదిరి డిపో నందు ఉత్తమ ఉద్యోగి గా కదిరి డిపో మేనేజర్ బి.మైనోద్దీన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రము అందుకున్నారు. డిపోలోని గ్యారేజి నందు జరిగిన జెండా పండుగ ను ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు డోర్ డెలివరీలను పర్యవేక్షించడము, ఉద్యోగుల చేత ప్రచారము, నిర్దేశించిన సమయం లో వినియోగదారుడికి అందజేయడం లో సఫలీకృతుడయ్యాడని డిపో మేనేజర్ తెలిపారు. 2024 లో కూడ జిల్లా కలెక్టర్ అవార్డు అందుకున్నా రు. శ్రీనివాసులు కు కదిరి డిపో నందు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు బైరిశెట్టి, ఎన్.వి.రమణ, సురేంద్ర, రవీంద్ర, దూలం ఆంజనేయులు, రిటైర్డు ఉద్యోగుల సంస్థ బాష, జి.గోపాల కృష్ణ, సురేంద్రరెడ్డి, హరి మోహన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# సినీ హీరో ఎమ్మెల్యే బాలకృష్ణ కష్టానికి దక్కిన పద్మభూషణ్

**– పురంలో హోరెత్తిన సంబరాలు బాలయ్య బాబు అభిమానులు, టిడిపి శ్రేణులు – బాలయ్య వీర అభిమానికి రూ.25వేల ఆర్థిక సాయం**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కళా రంగానికి నందమూరి బాలకృష్ణ అందించిన సేవలను గుర్తించి పద్మభూషణ్ కు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు నందమూరి అభిమానులు పార్టీ శ్రేణులు సంతోషంగా హిందూపురం పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ నందు, సంబరాలు జరుపుకున్నారు తొలత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ జై బాలయ్య అంటూ నినాదాలతో హొరెత్తించారు అనంతరం భారీ కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి ఆనందంగా కేరింతలు కొట్టారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ వైడ్ ఎన్.బి.కె ఫ్యాన్స్ నాయకులు పార్టీ నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రాముని నటనా రాజకీయ వారసుడిగా తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకున్నాడన్నారు. సినీ రంగ ఆరంగేటర్ చేసిన బాలయ్య బాబు మొదటి నుంచి కష్టపడే మనస్తత్వం తాను నిర్దేశించుకున్న లక్ష్యాల వైపు వెళ్లడానికి ఎంతో అంకితభావం కృషితో సాధించుకుంటారని ఇప్పటికే 109 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకులకు అందించి తానేంటో నిరూపించుకున్నాడన్నారు. వరుస విజయాలతో బాలయ్య బాబు సమాజానికి కావాల్సిన మంచి సందేశాన్ని చిత్రపరంగా చూపిస్తూ ప్రజలకు మేలు చేసే విధమైన టువంటి సందేశాన్ని అందించున్నారని పౌరాణిక జానపద సాంఘిక చిత్రాలు అద్భుతమైన నట విన్యాసాన్ని ప్రదర్శించడం అనేక విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిన బాలయ్య బాబుని కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ కు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. నరేంద్ర మోడీకి ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తెలుగు తేజం స్వర్గీయ నందమూరి తారకరామారావుగారికి భారతరత్న అందిస్తే తెలుగు జాతి ప్రజలు సంతోషిస్తానన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బాలయ్య బాబు వీరాభిమాని బోయపేటకు చెందిన రంగనాథ్ కు టౌన్ వైడ్ ఎన్.బి.కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టౌన్ వైడ్ ఎన్.బి.కె ఫ్యాన్స్ నాయకులు, నందమూరి అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# ఇంటింటికీ తాగునీటి కొళాయి

**– రూ. 291కోట్లతో ప్రతిపాదనలు – ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచి నీటి సరఫరా కోసం సమగ్ర ప్రాతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గ్రామీణ నీటి పారుదల అధికారులను ఆదేశించారు. పల్లెల్లో ప్రతి ఇంటికి కోళాయి కనెక్షన్ ఇవ్వడానికి రూపొందించిన ప్రాథమిక ప్రతిపాదనలపై సంబంధిత అధికారులతో ఆదివారం సాయంత్రం ఆయన నివాసంలో సమీక్ష చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల్లో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత నీరు అందించడానికి సుమారు రూ.291 కోట్లతో ప్రాథమిక ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఆర్.డబ్ల్యు.ఎస్. డి.ఇ. పి. శ్రీనివాసులు ఎమ్మెల్యే కాలవకు వివరించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు పంపిణీ చేస్తున్న పైప్ లైన్ల నిర్మాణానికి రూ.155 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అలాగే సుమారు 90 నీటి ట్యాంకుల నిర్మాణానికి పంపిణీ లైన్ల ఏర్పాటుకు రూ.56.89 కోట్లు అవసరం అవుతుందన్నారు. మొత్తం మీద రూ.291 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచి నీటిని అందించవచ్చని అధికారులు ఎమ్మెల్యే కాలవకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ జల జీవన్ మిషన్ ద్వారా అందించే నిధుల అనుసంధాన తో సాధ్యమైనంత త్వరగా ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి చర్యలు తీసుకొంటానని ఆయన వివరించారు.

## ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవం



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ చేతన్ ఐఏఎస్. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ తో కలిసి పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ విధులలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జెసి అభిషేక్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు, సీఐ లు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న డాగ్స్క్వాడ్ ప్రదర్శనలు : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ మైదానంలో డాగ్ స్వాడ్ ప్రదర్శించిన దృశ్యాలు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీకి బొకేలు అందజేశాయి. అనంతరం వాటి శిక్షకులు హత్యలు, ఆత్మహత్యలు వంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితుల ఆనవాళ్లను ఏ విధంగా పసి కడతాయో వంటి దృశ్యాలను శిక్షకులు డాగ్ స్క్వాడ్స్ చేత కళ్లకు కట్టినట్లు గా ప్రదర్శింప చేశారు. ముఖ్యంగా డాగ్స్ ఐరన్ రింగులు జంపింగ్ చేస్తూ వెళ్లిన దృశ్యాలను ఈ కార్యక్రమానికి వచ్చిన అందరిని ఆకట్టుకున్నాయి..



## ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కోవడం జరిగింది. హైకోర్టు న్యాయమూర్తి రాక సందర్భంగా ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి దంపతులు ఆలయంలో స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ,ఈవో వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు తోపాటు చిత్రపటం బహుకరించి, శేష వస్త్రం కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, పట్టణ సిఐ నారాయణరెడ్డి పోలీసులు ఉన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా కేంద్రం నందు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం గాండ్లపెంట మండల తహశీల్దార్ బి. బాబురావు కు జిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్ చేతుల మీదు గా ఉత్తమ తహశీల్దార్ గా అవార్డు అందు కోవడం జరిగింది. అవార్డు అందుకున్న టువంటి తహసిల్దార్ బాబురావుకు రెవె న్యూ సిబ్బంది, మండల అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## 2025 నేటి దినపత్రిక సూర్య డైరీ అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి కి చెందిన టిడిపి నాయకులు పల్లా లక్ష్మి కుమార్ వారి కార్యాలయం నందు నేటి దినపత్రిక సూర్య టౌన్ రిపోర్టర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నేటి దినపత్రిక సూర్య 2025 డైరీని అందజేశారు. ఈ సందర్భంగా పల్లా కుమార్ సూర్య నేటిదినపత్రిక యాజమాన్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టౌన్ రిపోర్టర్ నాగరాజు ను అభినందించారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకలును శ్రీ సత్య సాయి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేసారు. అనంతరం, అదనపు ఎస్పీపోలీసు అధికారులకు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఏవో సుజాత ,ఎస్బి సీసీ రాఘవేంద్ర, ఆర్ ఐ వలి, పోలీసు అధికా రులు జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కానిస్టేబుల్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న భగవాన్ రెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.ఉత్తమ సేవ పథకం అందుకున్న కానిస్టేబుల్ ని బుక్కపట్నం పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు

# ధర్మవరంలో..

# టెన్షన్..టెన్షన్

-టీడీపీ నాయకులపై మూకుమ్మడి దాడి.
-ప్రత్యక్షంగా పాల్గొన్న వైసిపి నుంచి బిజేపీలోకి చేరుతున్న జమీర్ వర్గీయులు
-దాడిలో చిన్నారితోపాటు నలుగురికి తీవ్రగాయాలు
-పరిస్థితిని సమీక్షించిన డీఎస్పీ
-ప్రత్యేక బలగాలు మోహరింపు





ధర్మవరం పల్లవి టాకీస్ జామియా మసీద్ వద్ద బీజేపీ టీడీపీ వార్





**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగుదేశం నాయకుల పై వైసీపీ నుంచి బీజేపీలోకి చేరనున్న జమీర్ తోపాటు ఆయన వర్గీయులు దాడి చేయడంతో ఓ చిన్నారితోపాటు మరో నలుగురికి తీవ్రగాయాలు కాగా పలు వాహనాలు ధ్వంసం చేసిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం ధర్మవరంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో టీడీపీకి చెందిన షాహీర్, జావీద్, భానుప్రకాశ్, 12 ఏళ్ల చిన్నారి ఉబేష్, చిన్నారు లోకేష్, ఉస్మాన్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘర్షణ వివరాల ప్రకారం వైసీపీకి చెందిన కృష్ణాపురం జమీర్ అహ్మద్ వైసీపీ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపితో జత కలిశారు. ఇటీవల మంత్రి సత్య కుమార్ ను కలిసి బిజెపిలో చేరికకు గ్రీన్ సిగ్నల్ తీసుకున్న అప్పటినుంచి అనధికారికంగా బిజెపిలో కొనసాగుతూనే ఉన్నారు. నేడు రేపో బిజెపిలోకి చేరడానికి సన్నద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టిడిపికి చెందిన కొందరు నాయకులు స్కార్పియో వాహనాల్లో అటువైపుగా వెళుతున్నారు. వీరి వాహనాలు వారి ఏర్పాట్ల సమయానికి చేరుకోగానే రాళ్లు విసరడంతో వాహనాలు దిగి మాపై ఎందుకు రాళ్లు వేస్తున్నారని వారు ప్రశ్నించినట్లు బాధితులు తెలిపారు. దీంతో ఆగ్రహించిన కృష్ణాపురం జమీర్ వారి అనుచరులు ఒక్కసారిగా కర్రలు, రాళ్లతో తమ వాహనాలను ధ్వంసం చేశారని బాధితులు పేర్కొన్నారు. తమ వాహనాలను ధ్వంసం చేయగా గాజు పెంకులు మీద పడడంతో ఏదీ లేక కిందికి దిగామని ఆ సమయంలో తమపై చుట్టుముట్టి కర్రలతో దాడి చేసి హత్య యత్నం చేయడానికి ప్రయత్నించారని బాధితులు పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో పోలీసులు అక్కడ ఉండడం వల్ల ప్రాణహాని నుంచి బయటపడ్డామని బాధితులు తెలిపారు. అక్కడి నుంచి పోలీసుల సహాయంతో తప్పించుకొని పోలీస్ స్టేషన్కు చేరుకోవడంతో అప్పటికే టిడిపి శ్రేణులు భారీగా చేరుకొని అండగా నిలిచారు. అనంతరం గాయపడిన వారిని ధర్మవరం ఆస్పత్రికి తరలించి బందోబస్తు మధ్య చికిత్సలు నిర్వహించారు.

**గత ప్రభుత్వంలోనూ దాడి.....**

వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ జమీర్ వైసీపీలోకి చేరి ప్రస్తుత బాధితులపై దాడి చేసినట్లు టిడిపి వర్గీలు పేర్కొంటున్నారు. జమీర్ ఆయన వర్గీయులు సుదీర్ఘకాలం టిడిపిలో కొనసాగుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఏదాది ముందే టిడిపిని వదిలి వైసిపి లోకి చేరారు. వైసీపీలోకి చేరిన నెల వ్యవధిలోనే టిడిపికి చెందిన ముగ్గురు ముస్లిం సోదరులపై విచక్షణారహితంగా దాడి చేసినప్పటికీ అప్పట్లో కేసు కూడా నమోదు కాలేదని టిడిపి వర్గీయులు ఆరోపిస్తున్నారు. వైసిపి హయాంలో టిడిపిని ఇబ్బందులకు గురిచేసిన కృష్ణాపురం జమీర్ బిజెపి పంచన చేరుకోవడం టిడిపి వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. గత ప్రభుత్వంలో టిడిపిని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా భౌతిక దాడులకు పాల్పడిన జమీర్ ఆయన కుటుంబ సభ్యులను ఎలా ఎన్డీఏ కూటమిలో ఉండే బిజెపి ఎలా తీసుకుంటారని టిడిపి వర్గీయులు ప్రశ్నించినప్పటికీ వారి వినతిని ఖాతరు చేయడం లేదని తెలుస్తోంది. వైసీపీలో చేరి టిడిపిని ఇబ్బందులు గురిచేసిన కృష్ణాపురం జమీర్ ని బిజెపిలోకి తీసుకోవడం పట్ల ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు రగిలిపోతున్నట్లు సమాచారం.

**భారీ బందోబస్తు..**

ఎన్డీఏకూటమిలోని టిడిపి, బిజెపి, వర్గాల మధ్య దాడులు జరగడం ఏకంగా టిడిపి నాయకుల పై భౌతిక దాడులకు పాల్పడుతూ వారి వాహనాలు ధ్వంసం చేయడంతో టిడిపి వర్గీలు వేలాదిమందిగా తిరుగుబాటుకు రంగం సిద్ధం చేశారు. పరిస్థితిని పసిగట్టిన డిఎస్పి హేమంత్ కుమార్ ప్రత్యేక బలగాలను మోహరించి ఎప్పటికప్పుడు అధినాయకులతో చర్చించి పరిస్థితిని గాడిన పెట్టడంతో సఫలీకృతులయ్యారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఆస్పత్రి వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి దాడులు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకున్నారు. దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న టిడిపి నాయకులు కమతం కాటిమయ్య, నరేంద్ర చౌదరి, పరిసే సుధాకర్, నాగురు హుస్సేన్, పోతుకుంట లక్ష్మన్న, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, భీమినేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి, తదితరులు బాధితులను పరామర్శించారు. ఇరు వర్గాల పై వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసుకున్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్సై సుధాకర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ యాదవ్ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి వారి త్యాగాలని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వివేకానంద యోగ కేంద్రంలో గణతంత్ర దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు వివేకానంద యోగ కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగర వేయడం జరిగినది. యోగ మాస్టర్ నరసింహులు మాట్లాడుతూ మానసిక ఒత్తుల నుంచి గురికాకుండా మైండ్ యొక్క రిలాక్సేషన్ ఎలాంటి టెన్షన్ లేకుండా మనసుకి ఆనందకరమని, ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో యోగ ఆర్గనైజర్ నరసింహులు, ప్రెసిడెంట్ గుర్రం వేణుగోపాల్, నాగభూషణం రెడ్డి, సుబ్బయ్య శెట్టి, మధుసూదన్ రెడ్డి, టీచర్ నాగరాజు, పోతులయ్య, శ్రీనివాసులు రెడ్డి, రవి మోహన్ రెడ్డి, యోగ మాస్టర్ హేమలత, శివమ్మ ఎస్పీ రాధా, మిగతా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ ఉద్యోగి అవార్డ్ అందుకున్న సంజయ్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సంజయ్ కు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ చేతుల మీదుగా ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. సంజయ్ విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ఉద్యోగిగా సేవలు అందించి కార్యాలయంకు వచ్చే ప్రజలకు మేరుగైన సేవలు అందించిన జూనియర్ అసిస్టెంట్ సంజయ్ కు ఉత్తమ ఉద్యోగిగా వరసగా మూడోవ సరి అవార్డును జిల్లా అధికారులు ద్వారా సంజయ్ అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న సంజయ్ కు పలువురు ఉద్యోగులు కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.



## నేటి యువత దేశ సేవకు అంకితం కావాలి..



**ధర్మవరం మేజర్ న్యూస్:** దేశ సేవకు నేటి యువత అంకితం కావాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శైలజ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు వేణు గోపాలచార్యులు మాట్లాడుతూ..... విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య ను అభ్యసించాలని తెలి పారు. అనంతరం విద్యార్థులకు బహుమ తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోశే రాధా కృష్ణ, మోహన్ దాస్, రాజ గోపాల్, వెంకటేష్ కుమార్, చందా నాగరాజు, నాగేంద్ర, రమేష్ పాల్గొన్నారు.



**ఉత్తమ అవార్డును అందుకున్న పెనుబోలు విజయభాస్కర్..**

ధర్మవరం మున్సిపాలిటీలో మెప్మా అధికారిగా (టిపిఎస్) పనిచేస్తూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. మెప్మాలో ఆయన పనితీరు అద్భుతంగా ఉండటం వాటి సంఘాల అభివృద్ధికి విశేష కృషి చేయడం ఉత్తమ అవార్డులు దక్కించుకున్నారు. పెనుబోలు విజయభాస్కర్ ను మున్సిపల్ అధికారులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి పతాక ఆవిష్కరణ గావించారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని ఉపయోగించుకొని మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమాజం గర్వించదగ్గ స్థాయికి ఎదగాలని, ఇందుకు కావలసిన స్ఫూర్తిని తల్లిదండ్రుల నుంచి , గురువుల నుంచి పొందాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ,డీన్లు రిషిబాల, ముత్యాలన్న ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ చేతుల మీదుగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 లో భారతదేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ప్రపంచంలోనే అద్భుతమైన, ఆదర్శప్రాయమైన రాజ్యాంగాల్లో మనది ఒకటి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని మనం తప్పక గుర్తు చేసుకోవాలని, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు గణనీ యమని చెప్పారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు అలరించాయి. ప్రిన్సిపాల్ విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ :76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు ఎంఎస్ పార్థసారథి పాల్గొని స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్రము అని, భారత రాజ్యాంగం పట్ల భారత ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గానిక్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెట్టి ఆంజినేయులు, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మహమ్మద్ సాదిక్ బాషా,పట్టణ మాజీ అధ్యక్షులు కొత్త రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి అశోక్ బాబు, బిజెపి జిల్లా మహిళా నాయకురాలు కృష్ణవేణమ్మ, సీనియర్ నాయకులు కిష్టప్ప, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ముచ్చుకోట గోవర్ధన్, మార్కండేయ, రమణ,వెంకటేష్, నారాయణ, మధుసూదన్, అంకాలప్ప, జయరాజ్, హరీష్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబ్బానియా మదరసాలో 76వ గణతంత్ర దినోత్సవం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కాలేజీ రోడ్డు జెండామాను వీధిలో ఉన్న రబ్బానియా మదరసా నందు భారత 76వ గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. మదరసా కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా, అధ్యక్షులు హాజీ జాఫర్ సాదిక్, కోశాధికారి పి. అజీం ఖాన్, ఉప కార్యదర్శి అన్వర్ బాషా జెండా వందనం చేశారు. మదరస విద్యార్థులు దేశభక్తి గీతా లు, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం లో మదరస సభ్యులు, హాఫీజ్ అహ్మద్ హుస్సేన్, హాఫీజాలు షాఫియా కౌసర్, షాఫియా నాజ్, మదరసా, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేట్రేగిపోతున్న అక్రమ ఇసుక, మట్టి మాఫియా బ్యాచ్



పరిగి మేజర్ న్యూస్: అక్రమంగా సంపాదించాలనే ఉద్దేశంతో కొంతమంది పరిగి మండలంకు చెందిన అక్రమార్కులు పెన్నా నదిలో ఇసుక ఎలాంటి అనుమతులు లేని అక్రమమట్టి ఏ సమయంలో కావాలన్నా ఒక్క ఫోన్ కాల్ తో సమకూర్చుతుంటారు ఒకప్పుడు రైతులు పొలం దున్నడం కోసం, ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూములకు చెరువు మట్టిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ట్రాక్టర్లు ఉపయోగించేవారు. ఈ మధ్యకాలంలో పరిగి మండలం కరువు మండలంగా కూడా గుర్తించారు. అయితే అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది రాత్రి అయితే చాలు బేరం మాట్లాడుకుని జెసిబి లు ట్రాక్టర్లు టిప్పర్లతో మండల వ్యాప్తంగా ఇటుక పట్టీలకు ఇతర ప్రాంతాలకు కంపెనీ పనులకు తరలిస్తున్నారు ఎవరిని చెప్పినా ఇక్కడ అన్ని లాభం కోసం జరుగుతుంది ఈ బిజినెస్ కూడా పర్మిషన్ తో పనిలేదు ఎందుకంటే ఇక్కడ కేవలం డబ్బుతో పని అక్రమంగా మట్టి తరలిస్తున్న రాత్రి సమయం కావడంతో అధికారులు ఆ సమయంలో ఉండరు అయితే వీరు ఏ పార్టీ అధికారంలో ఉన్న ఏదో ఒక పార్టీతో సంబంధాలు ఉంటాయి అతి ముఖ్యమైన మనుషులు వీళ్ళు వీళ్ళని పగటిపూట చూడడానికి మామూలు ప్రజలలో ఒకరిగా కనిపిస్తారు ఇటీవలే కరువు మండలంగా గుర్తించిన కూడా వీరి ఆగడాలు మాత్రం ఆగడం లేదు ఒకపక్క పలానా అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్ ఒక జెసిబి పట్టివేత అని పత్రికల్లో కథనాల రూపంలో వస్తున్న అధికారులు జరిమానాలు విధిస్తున్న వీరు మాత్రం సీజ్ చేసిన వాహనాలు ఆలస్యంగా విడుదలవుతాయి అని వేరే ప్రాంతాల నుంచి తెప్పించుకొని పనులు చేసుకుంటూ పోతున్నారు. కానీ అధికారులు మాత్రం ఏం మాట్లాడటం లేదు రాత్రిలో తరలించే బ్యాచ్లకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు సంబంధాలు ఉన్నాయేమో అని పలు అనుమానాలు ప్రజల మెదడులో ఆలోచించేలా చేస్తున్నాయి. ఇలాంటి వారిని గుర్తించి మండలంలో ఎంత మంది ఉన్నారు. వీరిని ఎలా నియంత్రించాలి మండలాన్ని ఎలా కాపాడాలి. ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవాలి ఈ చీకటి సామ్రాజ్యానికి అధినేతలను అదుపులోకి తీసుకొని కరువు మండలాన్ని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సంఘటనకు సంబంధించి అధికారులు ఏం చేస్తున్నారు త్వరలోనే తెలుస్తుంది.

### శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. తర్వాత కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదిని భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు. ఎందుకంటే ఈ రోజు అనగా 1950 వ సంవత్సరము జనవరి 26 వ తేదీన దేశానికి రాజ్యాంగం అనేది అమలులోకి వచ్చిన రోజుగా మనము చెప్పుకోవచ్చు.రిపబ్లిక్ డే సందర్భంగా మన భారతదేశం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక విలువలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకోవడం అనేది తప్పనిసరి. ఈ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత.దాదాపు 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పరిపాలన కింద మగ్గినటువంటి మన దేశం 1947 ఆగస్టు 15వ తేదీన సర్వ స్వతంత్ర దేశంగా అవతరించింది. అందుకే మనదేశాన్ని ప్రజాస్వామ్య దేశంగాను, లౌకిక రాజ్యాంగానూ, గణతంత్ర రాజ్యాంగా చెప్పవచ్చు.

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వకమైన రాజ్యాంగంగా చెప్పవచ్చు. ఈ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ ఈ దేశానికి ఒక అపురూపమైన పునాదిని అందించింది. ఈ రాజ్యాంగం పునాది పైనే మన దేశం ప్రజాస్వామిక విలువలను రూపుదిద్దుకుంది. ఈ విలువల నుంచే మన దేశం సరికొత్త దిశా దశను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళుతుంది. భారత రాజ్యాంగం చూపించిన మార్గంలోనే మన దేశం యావత్ ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలిచింది. వయోజనులకు ఓటు హక్కు, ప్రజాస్వామ్య యుతంగా పార్లమెంటరీ విధానం, పరిపాలన వ్యవస్థకు జవాబుదారీతనం లభించాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అందరికీ సమాన హక్కులు కల్పించింది. రాజ్యాంగం అందించిన సమాన హక్కుల వల్ల ఈ దేశంలో అత్యున్నత రాష్ట్రపతి పదవిలో ఒక పేద గిరిజన మహిళ ఉన్నారంటే అది మనందరికీ ఎంతో గర్వకారణం. ప్రపంచ చరిత్రలో భారత రాజ్యాంగం ఒక మైలురాయి అని చెప్పవచ్చు. ప్రజాస్వామ్య విలువలతో పాటు మానవీయ విలువలు కూడా అందులో ఉన్నాయి. శాస్త్రీయ అవగాహన, లౌకికత్వం, జీవించే హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ ఇవన్నీ రాజ్యాంగంలో పొందు పర్చారు. కావున ఇలాంటి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని, ప్రతి ఒక్కరం ప్రతిజ్ఞ చేసి దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా కదలాల్సిన అవసరం ఎంతయినా ఉంది. కార్యక్రమం లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

అగళి మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలలో ఆదివారం మువ్వన్నెల జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో జెడ్పిటిసి ఉమేష్,ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు, పోలీస్ స్టేషన్లో ఎస్సై కె.వీరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యాదవేంద్ర జడ్పిటిసి ఉమేష్, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ సుబ్బారావ్,ఐకె పి కార్యాలయంలో ఏపీఎం సురేష్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ జాఫర్ జడ్పిటిసి ఉమేష్, కస్తూరిబా పాఠశాలలో ఎస్.ఓ. నాగరత్నమ్మ, గుప్త కళాశాలలో ప్రిన్సిపల్ రఘురాం, మదూడి అగలి బీసీ హాస్టల్ లో వార్డెన్ సికిందర్ భాష, వ్యవసాయ శాఖలో ఏ వో శేఖర్ నాయక్, గణతంత్ర దినోత్సవ సందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, అరటి పండ్లు,చాక్లెట్లు, బిస్కెట్లుపంపిణీ చేసి భోజన వసతిని ఏర్పాటు చేశారు.









# ఏవీఆర్ స్కూల్ బస్సు బోల్తా..

- నలుగురు చిన్నారులకు గాయాలు
- పరారైన బస్సు డ్రైవర్ - ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి
- యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన విద్యార్థి సంఘాలు

**రాయదుర్గం ,మేజర్ న్యూస్ :** గ్రామ గ్రామాన విద్యార్థులను సేకరించే క్రమంలో పట్టణంలోని ఏవీఆర్ ప్రైవేటు స్కూల్ బస్సు అతివేగంగా వెళుతూ గుమ్మగట్ట మండలం గోనబావి దగ్గర మలుపు వద్ద ఆదివారం బోల్తా పడింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న 6 మంది విద్యార్థుల్లో ఎల్ కే జీ చదువుతున్న చిన్నారి మంజుళ కు కుడి చెయ్యి భుజం వద్ద ఎముక విరగగా , మిగిలిన ఐదు మంది విద్యార్థులు చిన్న చిన్న గాయాలతో బయట పడ్డారు. చిన్నారి మంజుళకు ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ కు రెఫర్ చేశారు. కాగా బస్సు ప్రమాదం లో గాయపడిన నలుగురు పిల్లలు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల పిల్లలు కావడంతో ఆ కుటుంబం ఆందోళన కు గురైంది.

### ఫిట్నెస్ లేని బస్సుల వల్లే ప్రమాదాలు:

తాలూకా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేవని, స్కూల్ పిల్లలను తరలించే బస్సులకు గ్రిల్స్ లేకుండా అనుమతులు ఇచ్చిన ఆర్టీవో గారిని సస్పెండ్ చేయాలని ఎస్ ఎఫ్ ఐ, ఏఐఎస్ ఎఫ్, ఏఐవైఎఫ్ , ఎన్ ఎస్‌యూఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు బంగి శివ, ఆంజనేయులు, కొత్రేష్, అనిల్ తో పాటు సీపీఎం, సీపీఐ నాయకులు మల్లికార్జున, నాగార్జున, తిప్పేస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయదుర్గం పట్టణంలోనే కాకుండా తాలూకా వ్యాప్తంగా ఏ బస్సుకు చూసిన గ్రిల్ అనేది లేకుండా సేఫ్టీ నియమ నిబంధనలు పాటించకుండా సెకండ్ హ్యాండ్ బస్సులను కర్ణాటక లో తెచ్చుకొని వాటికి రంగులు వేసి పాత బస్సులనే కొత్త బస్సులుగా సిద్ధం చేసుకుని , అధిక సంఖ్యలో విద్యార్థులను బస్సుల్లో కుక్కి ఎక్కిస్తున్నారని ఆరోపించారు. పాత బస్సులు కావడంతో ఏక్కడ పడితే అక్కడ ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. వీటిపైన చర్యలు తీసుకుని బస్సు ఫిట్నెస్ లను పరిశీలించండి సేఫ్టీ నియమ నిబంధనలు పాటించేటట్టు చూడాలని ఎంవీఐ విశ్వనాథ్ రెడ్డి కి పలుమార్లు విద్యార్థి యువజన సంఘాలుగా చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయం అన్నారు. అలాగే విద్యాశాఖ అధికారులైతే అటువైపు కన్నెత్తి కూడా చూడరని , ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇచ్చే పైసలకు కక్కుర్తి పడి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు బోల్తా పడిందని ఎంఈఓ నాగమణి కి తెలియజేస్తే కుంటి సాకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు.మామూళ్ల మత్తులో మునిగే మీకు తల్లిదండ్రులు కడుపు కోతలు ఎట్లా అర్థమవుతాయి మేడం అంటూ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ఏమైంది ఏంటి అని ఎంఈఓ 2 వెంకటరమేష్ కూడా హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో కూడా రాలేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. వీరా విద్యాశాఖ అధికారులు అంటూ దుయ్యబట్టారు. తల్లిదండ్రులు , ప్రమాదానికి గురైన పిల్లల భాదను చూసి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తీసుకెళ్లాలని లబోదిబో మంటున్నా, మూడు గంటలైనా ఏవీఆర్ స్కూల్ యాజమాన్యం స్పందించకపో వడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆరోపించారు. తక్షణమే ఏవీఆర్ స్కూల్ ని సీజ్ చేయాలని, ఏవీఆర్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విద్యార్థుల వైద్యానికి అయ్యే ఖర్చు స్కూల్ యాజమాన్యం భరించాలని డిమాండ్ చేస్తూ వారు ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవం

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలపై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాల యందు ప్రోటోకాల్ ప్రకారంగా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఆయా పంచాయతీ సచివాలయ కార్యాలయము నందు జెండా అధికారులతో కలిసి ఆవిష్కరించడం జరిగినది. కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగల లలితమ్మ అధ్యక్షతన కూడేరు సచివాలయం నందు జెండావిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొర్రకోడు గ్రామ సచివాలయం నందు గ్రీన్ అంబాసిడర్లకు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర యాదవ్ అధ్యక్షతన ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది, అంగనవాడి మరియు వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే కమ్మూరు గ్రామ సర్పంచ్ చిన్న రంగారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి రిపబ్లిక్ డే గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడడం జరిగినది, అలాగే గ్రామ పంచాయతీలైన, చోళ సముద్రం ఇప్పేరు, కలగళ్ల, అరవకూరు, మరుట్ల,జల్లిపల్లి ఉదిరింపుకొండ గోటుకూరు, గ్రామపంచాయతీలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు స్కరించడం జరిగింది. అలాగే మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో యందు ఘనంగా 76వ







గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటపాటలతో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ ల చేతులమీదుగా గెలిపించిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ప్రైవేట్ పాఠ శాలలైన శ్రీ సంగ మేశ్వర, ఇంగ్లీష్ మీడియం, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం, వివేకానంద ఇంగ్లీష్ మీడియం, ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ఘనంగా గణతంత్ర దినోత్సవాలు సంబరాలతో జరుపుకున్నారు.





# ఉత్తమ సేవలు అందించిన విద్యుత్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు..

**అనంతపురం మేజన్ న్యూస్ :** అనంతపురం సర్కిల్ పరిధిలోని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించడంతో వారికి ప్రశంసా పత్రాలు లభించాయి. భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్ ఈ సంపత్ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్న ఉద్యోగులను ఎస్ఈ సంపత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పలువురు ఉద్యోగులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణస్వామి ఈ వేడుకల్లో పాల్గోని జెండా వందనం గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇదే రోజు సంపూర్ణంగా రాజ్యాంగం బద్ధమైన స్వాతంత్రం పొందిన రోజు అని, దేశంలోని ప్రతి పౌరునికి కూడు, గూడు, గుడ్డ అసలైన స్వాతంత్రం అని, నా నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల కూడు, గూడు, గుడ్డ అందేలా చూసుకుంటానన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం మనం జరుపుకోవడానికి మొదటి అడుగు 13 మార్చ్ నుండి మొదలు అయిందని, ఆరోజు బ్రిటిష్ వారు భగత్ సింగ్, సద్గురు సుకుదేవ్ స్వాతంత్ర సమరయోధుల ను ఉరి, ప్రాణ త్యాగంతో మొదలైందన్నారు. గణతంత్ర దినోత్సవ సంవత్సరం 27 ఫిబ్రవరి చంద్రశేఖర్ ఆజాద్‌ని అల్ఫేట్ పార్కులో బ్రిటిష్ వారు చుట్టి ముట్టినప్పుడు వారి చేతిలో ప్రాణాలు విడవడం ఇష్టం లేక ఆయన తుపాకీ లో ఉన్న చివరి బుల్లెట్ ను తన తలకు కాల్చుకుని ప్రాణ త్యాగం చేయడం వల్ల వచ్చిందన్నారు. అలాగే 30 అక్టోబర్ రోజు లాలాజపతిరాయ్ ఎముకలు విరిగేలా జేమ్స్ స్కాట్ కొరడాల దెబ్బలకు బలి అయినందుకు వచ్చిందన్నారు. అలాగే 30 జనవరి మహాత్మ గాంధీజి తుపాకీ గుడికి బలి అయ్యి హే రామ్ అంటూ శాశ్వతంగా స్వర్గస్తులయ్య ప్రాణ త్యాగం విలువ. ఇలాంటి ఎందరో మహానుభావులు, స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగమే వల్ల మనకు స్వాతంత్రం, ఈ గణతంత్ర దినోత్సవం వచ్చింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, రాయల్ వెంకటేష్,పెంచలపాడు వెంకటేశ్వర్లు, తలారి మస్తానప్ప, కౌన్సిలర్ ప్రభాకర్, బండారు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గణతంత్ర వేడుకలు

## ఆకట్టుకున్న రాధాస్వామి స్కూల్ విద్యార్థుల విన్యాసాలు





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోనూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రమైన కుందుర్పిలోని రాధాస్వామి విద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రధాన వీధులగుండా ర్యాలీగా వచ్చిన విద్యార్థులు స్థానిక బ్యాక్ సర్కిల్ వద్ద దేశభక్తి భక్తిగేయాలతో విద్యార్థులు అలరింపజేసిన డాన్సులు ఆర్మీ విన్యాసాలు చాలా బాగున్నాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మిశంకర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై నగేష్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, రాధాస్వామి పాఠశాలలో కరస్పాండెంట్ రాజు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

## ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా భవాని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న భవాని ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంగా నిర్వహించిన రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకల సందర్భంగా భవాని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఈ. భ్రమరాంబికా దేవి చేతుల మీదుగా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు గ్రహీత భవాని మాట్లాడుతూ జిల్లా అధికారులు తనను ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా ఎంపిక చేసి అవార్డు ప్రకటించడం ఎంతో సంతృప్తినిచ్చిందని, ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి ఈ. భ్రమరాంబికా దేవి కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విధులు సమర్థవంతంగా నిర్వహించడానికి సహకరించిన సహచర సిబ్బందికి అవార్డు గ్రహీత భవాని ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కూడేరు మండల పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర వేడుకలు

### జెండా ఆవిష్కరించిన సిఐ రాజు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పోలీస్ స్టేషన్లో సిఐ రాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ భిన్న జాతులు, విభిన్న మతాలు, భిన్న కులాలతో పాటు అనేక గిరిజన తెగలు తర తరాల దోపిడీకి గురవుతున్న బాధితులున్న మన దేశంలో ప్రతీ వర్గానికి, న్యాయం జరిగేలా ప్రతి పౌరుడు అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలను కల్పించేలా అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని తయారు చేయడమనేది చాలా సంక్లిష్టమైన అంశం. అయినప్పటికీ మన రాజ్యాంగ నిర్మాతలు ముఖ్యంగా అంబేద్కర్ ఆనాడు మన దేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక అసమానతలను, నిరక్షరాస్యత, పేదరికం, కుల వివక్షతలను దృష్టిలో ఉంచుకుని ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలను నిశితంగా పరిశీలించి మన దేశంలోని పరిస్థితులను చక్కదిద్దే మహొన్నత రాజ్యాంగాన్ని తయారు చేశారు. రాజ్యాంగాన్ని రచించేందుకు ఆయనకు రెండేళ్ల 11 నెలల 18 రోజులు పట్టిందని తెలిపారు. ముసాయిదా రాజ్యాంగంపై రాజ్యాంగ సభలో సుదీర్ఘ చర్చల అనంతరం రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న దీనిని ఆమోదించింది. ఆ రోజును పురస్కరించుకుని మనం 2015 నుంచి నవంబరు 26న ఏటా భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా అభివర్ణించింది.అని నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా సమానత్వం ప్రజాస్వామ్యం వంటి ఉత్తమ ఆదర్శాలను పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని ప్రాథమిక హక్కులను మన రాజ్యాంగ నిర్మాతలు మనకు అందించారు. అలాంటి మహొన్నత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని రాజ్యాంగబద్ధులై నడుచుకోవాలని కూడేరు సిఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాండ గ్రామంలో గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పలుకులు, పెన్స్ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. ఎంప్లాయిస్ అసోసియేషన్ చేస్తున్న మంచి పనులకు గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గవి మఠ సంస్థానం ఆధ్వర్యంలో
# రిపబ్లిక్ డే వేడుకలు

### ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ సంస్థానం సహాయ కమిషనర్, మేనేజర్ రాణి ఆధ్వర్యంలో ఆదివారం 76వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సహాయ కమిషనర్ రాణి గవి మఠం సిబ్బందితో కలిసి గవి మఠం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండాకు వందనం సమర్పించి, స్వాతంత్ర సమరయోధు లు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గవి మఠ సంస్థానం ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థిని షాహిదా ప్రథమ బహుమతి, విగ్నేష్ ద్వితీయ బహుమతి,తౌసిఫ్ మూడవ బహుమతి సాధించారు. అదేవిధంగా ఎస్కే ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 9వ తరగతి చదివే లాలూ నాయక్ మొదటి



బహుమతి, మణికంఠ ద్వితీయ బహుమతి ఆర్. నక్షత్ర, మూడో బహుమతి పొందారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి అల్మాస్ మొదటి బహుమతి, రుకియా రెండవ బహుమతి, హాసిని మూడవ బహుమతిని సాధించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు గవి మఠం సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ రాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విట్టల్ రుక్మిణి అనాథ వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు డి. ఎర్రి స్వామి, గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, ఉపాధ్యాయులు ప్రసాద్, దావూద్, రాజశేఖర్, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, కరిబసీ, వెంకటేశులు, గణేష్, అర్చకులు విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ ఆశయ సాధనకు
# కట్టుబడి పని చేద్దాం

### ఉరవకొండలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎందరో త్యాగధనుల ప్రాణత్యాగంతో స్వాతంత్ర భారతావని సిద్ధించిందని, రాజ్యాంగ రచయితలు ప్రసాదించిన భారత రాజ్యాంగ ఆశయ సాధనకు, రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పౌర సమాజానికి సేవలందించాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పిలుపునిచ్చారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మేజర్ పంచాయతీ కార్యాలయం వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా ఉప తహశీల్దార్ భోగన్న గౌడ్, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది వందన సమర్పణ చేశారు. స్వాతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాష్



చంద్ర బోస్ చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటిం చారు. ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసా ద్ జాతీయ జెండా ఎగురవేయగా ఎంపీపీ వెలిగొండ నర్సింలు, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప, ఉపాధ్యా యులు హరికృష్ణ, పరిపాలన అధికారి శంకర్, జూనియర్ సహాయకులు జావిద్, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ జాతీయ జెండాలు ఆవిష్కరించగా సర్పంచ్ మీనుగ లలిత, పంచాయితీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, మీనుగ రామాంజనేయులు, రవికుమార్, వేల్పుల వాసు, చేజాల ప్రభాకర్, సర్మాస్, నాయకులు మీనుగ బసవరాజు, కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. అనంతరం పంచాయతీ ప్రాంగణంలో ఉన్న అతిపెద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. తదుపరి పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం, సిబ్బందితో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటంతో పాత బజార్ గాంధీ చౌక్ కూడలి వరకు భారీ ప్రదర్శనగా వెళ్లారు. అక్కడ స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పట్టణంలోని గృహ నిర్మాణ శాఖ, ఏడిఏ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయం, ట్రెజరీ, ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు, సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత అధికారులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో

### ఎస్సై దండు నగేష్‌కు ఘనసత్కారం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన దండు నగేష్ ను రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ కళ్యాణ్ మంటపంలో ఘనంగా సన్మానించారు. రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు మున్నా నగర్ శంకరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు బలిజ సంఘం నాయకులు ప్రముఖులు నగేష్ సేవలను కొనియాడుతూ ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి చేసి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం గౌరవ అధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు, మాజీ అధ్యక్షులు పాములాయి వెంకటేష్, గౌరవ సలహాదారులు జీవి రమణ, రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు, ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్, కార్యదర్శి విజయభాస్కర్, అడ్వకేట్ పద్మజ, చలపతి, శ్రీనివాసులు, పాములాయి రామకృష్ణ, నాగభూషణం, మనోహర్, రామాంజనేయులు, లక్ష్మయ్య, మధుసూదన్, పూల సుధాకర్, సుబ్రహ్మణ్యం, కె సురేష్, పావురాల చంద్రశేఖర్, గుర్రం నాగభూషణం, తొండపు నాటి గురుమూర్తి, రేవంత్ దినేష్ వినోద్, ఉన్నం విజయభాస్కర్, ఏఎస్ఐ రంగనాయకులు దండు నాగభూషణం డాక్టర్ రామాంజనేయులు నాగరాజు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో 76వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ వెంకటేష్ నాయక్, వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన మన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76సంవత్సరాలు అవుతుందని, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని విధిగా గౌరవించాలని పిలుపునిచ్చారు. భారత పౌరులుగా మనందరం చట్టం ప్రకారం నడుచుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ,అప్పుడే మన దేశాభివృద్ధి సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండి షఫీ, సూపర్వైజర్ స్వర్ణలత, ఫార్మసిస్ట్ మంగమ్మ, ఎల్ టి రాణి, స్టాఫ్ నర్స్ జీనతున్నిసా, హెల్త్ అసిస్టెంట్ ముకుంద, ఆశాలు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం ముందు 76వ గణతంత్ర దినోత్సవ జాతీయ జండాను ఘనంగా జరుపుకోవడం జరిగింది. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన పతాకావిష్కరణకు ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప ఆహ్వానితులుగా చేయడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవిందు పతాకావిష్కరణ చేయడం జరిగింది. సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ బి గోవిందు మాట్లాడుతూ భారత రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చిందని, ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కల్పించారు. అలాగే ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలని అందులో పొందుపరిచారు. వీటన్నింటికీ గుర్తుచేసుకుంటూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రతీ పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని అలాగే ప్రతి చోట బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఫోటో జెండా వందన కార్యక్రమంలో ఉంచాలని కోరుకుంటూ ఈ దేశ ప్రజలందరికీ, బంధుమిత్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ నాయకులు దేవేంద్ర, నూర్ భాషా, వలి భాష, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి ప్రసాదు, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శ మనీ రోహిత్, మరియు ఏఐటీయుసి సంయుక్త కార్యదర్శి చిదాంబరం, ట్రాన్స్పోర్ట్ హమాలీలు గురు స్వామి, మున్సిపాలిటీ నాయకులు రవికుమార్, పప్పుల బట్టి రామాంజనేయులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# గుంతకల్లు శాఖా గ్రంథాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గుంతకల్లు పట్టణం శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి పి కమ్మన్న మరియు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కే శ్రీధరన్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత చిత్రకారులు విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయధికారి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగి విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు జాతులు భాషలు కలిగిన సువిశాల భారత దేశానికి తగ్గట్టు గా రాజ్యాంగం ను రచించిన ఘనత దా బిఆర్ అంబేద్కర్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమం నందు గ్రంథాలయ సిబ్బంది శ్రీమతి ఎమ్ హేమలత, సహ గ్రంథాలయాధికారిణి, రికార్డు అసిస్టెంట్ సి రాము, పాఠశాల బాలబాలికలు పాఠకులు రాజు, సత్యానందం, తిరుమలేష్ లింగమయ్య, సి.నరసింహ పాల్గొన్నారు.

# త్యాగధనుల పోరాట ఫలితమే... స్వతంత్ర భారతావని సాకారం

## పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి ఎందరో స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్ర భరతావని సాధించి పెట్టారని, మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసి ముందుకు సాగాలని అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న యువజన సంఘం ప్రెసిడెంట్ లేపాక్షి తెలిపారు. ఆదివారం పట్టణములోని నాలుగో వార్డు జోగప్ప వీధి అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. మహనీయులు మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని గణతంత్ర వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని, రాజ్యాంగ స్ఫూర్తికి, విలువలకు కట్టుబడి దేశ ప్రతిష్టను పెంచే బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు సోము, కార్యదర్శి రాజు, సంయుక్త కార్యదర్శి జి తేజ, ట్రెజరర్ జి. రాజు, కార్యవర్గ సభ్యులు డ్రైవర్ సూర్యనారాయణ, కృష్ణ, మోహన్, అజిత్, సునీల్, చైతన్య, హరి, డ్రైవర్ హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ అధికారులు, ప్రజలు సంబరాలు చేసుకున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, దేశభక్తి గీతాలను ఆలపించారు. ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి దేశ ప్రతిష్టను పెంచాలని తెలిపారు. మండల పరిధిలోని లత్తవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా పాఠశాల కమిటీ చైర్మన్ బి నాగరాజు, పంచాయతీ ఉపసర్పంచ్ వి లక్ష్మి, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. బడి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఏఎన్ఎం చంద్రకళ సచివాలయ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, ఉప సర్పంచ్ వి లక్ష్మి, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు బోయ మూలింటి ధనుంజయ, వార్డు సభ్యులు తెదేపా స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని ఆమిదాల సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కే మహబూబ్బాషా జాతీయ పతాకాన్ని ఎగురవేయగా సర్పంచ్ శ్రీరాములు సచివాలయ సిబ్బంది జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. రాకెట్ల గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. చిన్న ముష్టూర్ పంచాయతీ కార్యదర్శి స్థానిక గ్రామ సచివాలయం వద్ద 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆమిద్యాల పశు వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్న ముష్టూర్ వద్ద ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై. సురేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# పండ్ల చెట్ల పెంపకానికి హోండ్స్ కంపెనీ ప్రోత్సాహం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో పండ్ల చెట్ల పెంపకానికి హోండ్స్ కంపెనీ ఉచితంగా చెట్లను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినట్లు మండల టిడిపి నాయకుడు మురళి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు హోండ్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఒక రైతుకు ఒక ఎకరం నుండి నూరు ఎకరాల వరకు చీని, మామిడి, సపోటా అల్లో నేరేడు, నిమ్మ పంటలు ఉచితంగా వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. మండలంలో మరుట్ల ఉదిరిపికొండ శివరాంపేట జోలసముద్రం జై పురం, కొర్రకోడు గ్రామంలో రైతులు తో కలిసి వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పలువురు రైతులు సాగు చేసుకునేందుకు ముందుకు వచ్చినట్లు, హోండ్స్ కంపెనీ అధికారులు తెలిపారు. కంపెనీ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి, కంపెనీని మన మండలానికి రావడానికి కారణమైన మన ప్రియతమ నేతలు పయ్యావుల సోదరులు రైతులు యొక్క బాగోగుల ఆలోచించి పెట్టబడి పెట్టుకోలేనటువంటి రైతులకు మరియు ఎంజీఎన్ఆర్ఇజిఎస్ స్కీం కింద మొక్కలు రానటువంటి రైతులను మరియు తమకు నచ్చినటువంటి మొక్కలు పెట్టుకొనుటకు వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని వెసులుబాటు కల్పించిన పయ్యావుల సోదరులకు మా మండలం తరపున చాలామంది రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం 3గ్రామాల్లో నమోదు చేసుకున్న రైతులు వివరాలు చోళ సముద్రం రైతులు 38మంది, జయపురం గ్రామం రైతులు 29మంది, కొర్రకోడు గ్రామం రైతులు 46మంది. వీరికి రేపటి నుంచి వారి పొలాల్లో జియో ట్యాగ్ చేసి ఆధారాలు తీసుకుంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో హోండ్స్ కంపెనీ అధికారులు ఏరియా కోఆర్డినేటర్ నాగలక్ష్మి వారి సిబ్బంది మండల టిడిపి కన్వీనర్ మురళి చోళ సముద్రం సర్పంచ్ రమాదేవి వివిధ గ్రామాల టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకావిష్కరణ చేసిన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షర్మిల, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివ, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీపీ పెద్దన్న, ఎంపీడీవో లక్ష్మీనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లారెడ్డి, హెచ్ఎం వెంకటప్రసాద్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సాలిబాయి, టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రజలందరికి సమాన హక్కులు అవకాశాలను కల్పిస్తూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన పవిత్ర రాజ్యాంగం పునాదిగా సమున్నతమైన, సుదృఢమైన ప్రజాస్వామ్య సౌధాన్ని మనం నిర్మించుకున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, దేశ పౌరులుగా మన విధులను, బాధ్యతలు అంకితభావంతో నిర్వర్తించడం మనందరి కర్తవ్యమని, మనసంస్కృతి, విజ్ఞానం, ఆధ్యాత్మికతలు విశ్వవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మన సహనశీలత, సోదరభావం, మానవతా విలువలు అన్ని దేశాలకు ఆచరణీయమైనాయని, అదే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన మన రాజ్యాంగ గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్‌ను కలిసిన బిజెపి నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు భాజపా అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం భాజపా పార్టీ కార్యాలయంలో భాజపా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ను కలిసిన ఉరవకొండ భాజపా నాయకులు తొలుత ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖలందర్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ కేశవ నాయక్, బిజెపి గిరిజన మోర్చా ఐటీ సెల్ కన్వీనర్ సుగాలి గోపాల్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ భాజపా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ను కలిసి ఆయనను శాలువతో పూలమాలలు వేసి సత్కరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షులు నాయకులకు సూచించారు. భాజపా బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ విధానాల అమలుకు జనసేనతో పాటు భాజపా తోడ్పాటు అందించాలని కొనకొండ్ల రాజేష్ దిశా నిర్దేశం చేశారు.
































# అంబరాన్నంటిన గణతంత్ర సంబరం





## – వినీలాకాశంలో రెపరెపలాడిన త్రివర్ణపతాకం

రాయదుర్గం, మేజర్ న్యూస్: 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆయా శాఖల అధికారులు ఆదివారం ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల లోపు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం గావించారు. ఆయా కార్యాలయాల్లో గణతంత్రదినోత్సవ సంబరాలు అంబరాన్నంటగా, వినీలాకాశంలో త్రివర్ణపతాకం రెపరెపలాడింది.

**మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టులో :**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసులతో కలిసి జడ్జి రమ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం గావించారు. ఈ సందర్భంగా జడ్జి రమ్య మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. 1947 లో స్వాతంత్ర్యం సిద్ధించినా, బ్రిటీష్ పాలకుల విధానాల మేరకు పాలన సాగిందని చెప్పారు. స్వాతంత్ర్యానంతరం డా. బీఆర్ అంబేద్కర్ మన దేశాన్ని మనమే పాలించుకునే విధంగా 2 సంవత్సరాల 11 నెలల, 18 రోజులు కష్టించి రచించిన రాజ్యాంగం 1949 లోనే పూర్తి అయిందన్నారు. అయితే 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలు చేశారన్నారు. రాజ్యాంగంలో న్యాయవ్యవస్థకు కల్పించిన విస్తృత అధికారాల వల్ల ఇంకను న్యాయం సజీవంగా వుండి, ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. ఈ వేడుకల్లో న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

**పలు కార్యాలయాల్లో:**

స్థానిక పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ జయానాయక్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి పోలీసుల, పాఠశాలల విద్యార్థులతో కలిసి గౌరవ వందనం గావించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి పోలీసులతో కలిసి గౌరవవందనం గావించారు. మండలపరిషత్ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యులు దిలావర్ భాష , సిబ్బందితో కలిసి ఎంపీడీఓ కొండన్న జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం గావించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో సిబ్బందితో కలిసి కార్యదర్శి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవవందనం గావించారు.ు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చేర్ పర్సన్ పోరాళు శిల్ప, వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష, మాజీ మున్సిపల్ చేర్మెన్ గౌని ఉపేంద్ర రెడ్డి, సిబ్బందితో కలిసి కమీషనర్ దివాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ఐసీడీఎస్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బీ, ఆర్ డబ్ల్యుఎస్, సబజిస్ట్రార్ కార్యాలయం, ఉద్యాన వనకార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, విద్యుత్ కార్యాలయం, జలవనరుల శాఖ, ఎక్సైజ్ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, ఆర్టీసి డిపో, వెలుగు కార్యాలయం, గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులు ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల మధ్యలో దేశనాయకులైన గాంధీ, నెహ్రూ చిత్రపటాలతో పాటు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశభక్తితో మువ్వన్నెల జెండాను ఎగురవేసి, గౌరవవందనం గావించారు. ప్రజాస్వామ్య పాలనకు దిశానిర్దేశంగా దోహద పడుతున్న రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి, అందులోని సారాంశాన్ని ఔపాసన పట్టాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల బాటలో నడవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాల తో పాటు, ప్రైవేటు పాఠశాలలో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలు చేతబూని స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటు చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామనాథ్ రెడ్డి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మునెప్ప జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోన, స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. మండలంలోని అన్నీ గ్రామ సచివాలయాలలోనూ, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథ్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ 1950 లో మన భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చిందని , ప్రపంచంలోనే ఎంతో అద్భుతమైన, ఆదర్శప్రాయమైన రాజ్యాంగం అన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయో ధుల త్యాగాలు వెలకట్టలేని ఉన్నారు. స్వాతంత్ర సమరయో ధులను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత, విద్యార్థులు, ముందుకు వెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ సేవా అవార్డులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర వేడుకలు సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా అధికారులు చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. ఎంపీడీవో రఘునాథ గుప్తా, టైపిస్ట్ శ్రీనివాసులు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, ఉపా ధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, కేజీబీవీ సిబ్బంది సుగుణ లు ఉత్తమ సేవలు అందించిన ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పలువురు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య ఆరోగ్యశాఖ శకటానికి ప్రథమ బహుమతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం పట్టణంలోని పెరేడ్ గ్రౌండ్ నందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య , ఆరోగ్య శాఖ ప్రజలకు అందించే వివిధ వైద్య సేవలు కు సంబంధించి ఏర్పాటు చేసినటువంటి శకటంకు ప్రథమ బహుమతి లభించడం జరిగింది. ప్రస్తుతం తీవ్ర ముప్పుగా పరిగణిస్తున్నా క్యాన్సర్ వ్యాధిని నివారించడం కోసం "క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం." "ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష "అను నినాదంతో వైద్య ఆరోగ్యశాఖ శకటం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు.

## ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కమలానగర్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సోసైటీ కార్యాలయం లో అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ నేతృత్వంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు సంపాదకుడు అడ్వకేట్ శ్రీహరి మూర్తి పతాక ఆవిష్కరణ గావించగా అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రొల్ల భాస్కర్ , ఎస్సార్ సొసైటీ సభ్యులు పాల్గొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి నాగ శివ కుమార్, రిత్విక్, సాయి, ఉపాధ్యాయుడు సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు అవార్డు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం ఎక్సైజ్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వి ధులు నిర్వహిస్తున్న షేక్ ఇల్మాస్ బాను విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలకు గాను ఆదివారం పిటిసి మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా. బి వినోద్ కుమార్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, అంకితభావంతో సేవలు అందిస్తానని తెలిపారు. అవార్డు అందుకున్న షేక్ ఇల్మాస్ భానుకు పలువురు అభినందనలు తెలిపారు.







## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతో
# వెంకటాంపల్లిలో రాసుకుంటున్న గొడవలు

**నార్పల,మేజర్ న్యూస్** :నార్పల మండలం వెంకటాంపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్సఫార్మర్ సమస్యతో దాయాదుల మధ్య, రైతుల గొడవలకు దారి తీస్తోంది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు సమస్య ఎటు తేల్చక పోవడంతో గ్రామంలో కక్షలకు దారి తీసే ప్రమాదం ఏర్పడింది. ఈవిషయంపై బాధితుడు గ్రామానికి చెందిన కొరకూటి శ్రీవాసులునాయుడు మాట్లాడుతూ తన దాయదుల తనకున్న పొలం 40 సెంట్లలో బోరు వేసి గత పది నెలలుగా ట్రాన్సఫార్మర్ కోసం డిడి కట్టినా ట్రాన్స్ ఫార్మర్ బిగించక పోవడంతో విద్యుత్ మోటారుకు కరెంటు సరఫరా కాకపోవడంతో 5 ఎకరాల దానిమ్మ పంట ఎండి పోయిందని అన్నారు. ఇంకా 7 ఎకరాల దానిమ్మ పంట ఎండిపోవడానికి సిద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కరెంట్ అధికారులు తమ సమస్య పట్టించుకోకపోవడంతో తమ కుటుంబానికి ఆత్మహత్య శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అదే గ్రామానికి చెందిన రైతులు వెంకటేశ్వరనాయుడు, వేలూరి చిన్న రాజన్న మాట్లాడుతూ కొరకూటి శ్రీనివాసులు నాయుడుకు తమ పొలాల మీదుగా కరెంటు లైన్ అనుమతి ఇవ్వమని, ఇస్తే తమకు ఇబ్బంది అవుతుందని భవిష్యతులో తాము అక్కడ ఇండ్లు కట్టుకోవాలంటే కరెంటు మెయిన్ లైన్ అడ్డుగా వస్తుందని అన్నారు. గతంలో కరెంటు లైన్ పైన వచ్చి అరటి తోట అగ్నికి ఆహుతై లక్షలాది రూపాయలు నష్టపోయామన్నారు. కరెంటు తమ పొలాల్లో రానివామన్నారు. దీంతో కరెంటు లైన్ సమస్య వివాదానికి దారితీస్తోంది. రైతుల మధ్య విద్యుత్ సమస్య నలుగుతోంది. ఈ అంశంపై రైతుల మధ్య జరుగుతున్న వివాదాన్ని అధికారులు పరిష్కరించాల్సి ఉండగా గత పది నెలలుగా సమస్య నలుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు, దాయాధుల మధ్య మనస్పర్ధలను పరిష్కరించి గొడవలు జరగకుండా గ్రామంలో శాంతి భద్రతలు నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ గ్రామస్తులు అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైస్సార్సీపీ ప్రభుత్వంలో బడుగుల అభివృద్ధి శూన్యం

**– జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ**



మడకశిర మేజర్ న్యూస్ : గత వైస్సార్సీపీ ఐదు సంవత్సరాల పాలనలో జగన్మోహన్ రెడ్డి తన సొంత కుటుంబం మీద పెట్టిన దృష్టి బీసీ,ఎస్టీ, ఎస్టీ ల మీద పెట్టలేకపోయారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ తెలిపారు.స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఆదివారం విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ:–గత ప్రభుత్వ ఐదేల్లా పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ ఎస్టీల అభివృద్ధి చేయలేకపోయారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అదేవిధంగా వైసీపీ నాయకుల చుట్టూ గతంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు అదేవిధంగా రా ష్ట్రవ్యాప్తంగా వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలు ప్రకటించాలని గత ప్రభుత్వ నాయకుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ గత ప్రభుత్వం వడ్డే ఓబన్నపట్ల నిర్ల క్ష్యంగా వ్యవహరించిందని ఆమె మండిపడ్డారు. జగన్ తన సొంత కుటుంబ బంధువులకు పదవులు కట్టబెట్టి వారికి మాత్రమే న్యాయం చేశారన్నారు. కానీ . ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి న వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ' బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సహా య సహకారాలతో నియోజకవర్గం లో మొదటి సారిగా ఏఆర్ రోప్పం గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి విగ్రహ ఆవిష్కరణ ఆదివారం ఘనంగా జపు కున్నామని అదేవిధంగా కూటమి ప్రభుత్వంలోని వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుకోవాలని జీవోను కూడా విడుదల చేశారన్నారు . మడకశిర నియోజకవర్గమే కాకుండా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో బీసీ, వేసి ఎస్సీ, ఎస్టీలకు పేద ప్రజలు ఆర్థికంగా వెనుకబడినటువంటి సామాజిక వర్గాల అభివృలక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివాజీ, జనసేన నాయకులు, . కార్యకర్తలు .తదితరులు పాల్గొన్నారు .

# ఎస్వీ కళాశాలలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోనిస్థానిక యస్వీ డిగ్రీ , పిజి కళాశాలలో ఆదివారం 76 వ రాజ్యాంగ దినోత్స వం ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్ర మానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై ముందుగా త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు .అనంతరం రాజ్యాంగం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగ కమిటీకి డాక్టర్ బి .అర్.అంబేద్కర్ అధ్యక్షుడి గా వ్యవహరించారని,రాజ్యాంగ రూపకల్ప నలో ఆయన కీలక పాత్ర ఉందని, రాజ్యాం గం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం రాజ్యాంగం యొక్క విలువలు, సూత్రాలను వివరించడం,భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి రాజ్యాంగం యొక్క పాత్రను నొక్కిచెప్పడం జరుగుతుందని తెలిపారు.అంతేకాకుండా రాజ్యాంగం యొక్క చరిత్ర, పరిణామం మరియు ప్రస్తుత స్థితిగతుల గురించి




విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక , ఆర్థిక అసమానతలను పరిష్కరించాల్సిన అవసరం నేడు మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి. మన పురోగతి ఉన్నప్పటికీ, పేదరికం, విద్యకు ప్రాప్యత లేకపోవడం మరియు ఆరోగ్య సంరక్షణలో అసమానతలు ఇప్పటికీ ఉన్నాయి. ✓దేశాన్ని అత్యుత్తమ దేశంగా నిర్మించేందుకు కృషి చేద్దామని, మనం స్వేచ్ఛ తో పాటుగా భవిష్యత్ తరాలకు మన సహజ వనరులను సంరక్షించడానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు ఏఓ .శ్రీనాథ్,ఫిజికల్ డైరెక్టర్ యం. శ్రీని వాసులు నాయక్,ఎన్ .యస్.యస్.పిఓలు జి.ఆనంద్ బాబు,యస్.పురుషోత్తం,అధ్యాపక ధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు .



## జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

**– జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,:** అనంతపురం జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఆదివారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఎందరో మేధావులు, త్యాగధనుల కృషి ఫలితమే మనకు 1950 జనవరి 26 న అతి పెద్ద రాజ్యాంగం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచీ ప్రతీ ఏటా ఈరోజున మనం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. రాజ్యాంగ స్ఫూర్తితో పోలీసు సిబ్బంది సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, ఆర్ ఐ రెడ్డెప్ప, ఎస్సై వెంకటక్రిష్ణ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఎస్పీ క్యాంపు కార్యాలయం , స్పెషల్ బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరిలో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ మురళీకృష్ణ, కోర్టు నందు న్యాయమూర్తులు, సబ్ రిజిస్టర్ కార్యాలయం సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు, డిఎస్పి కార్యాలయం లో డిఎస్పి శివ నారాయణ స్వామి, పట్టణ పోలీస్ స్టేషన్ కదిరి పట్టణ సిఐ నారాయణరెడ్డి, జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేట్ కార్యాలయాలు, బ్యాంకులు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమాలలో ఆయా శాఖల అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పుర్కానియా మదరసా నందు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మదరసా నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం

లేపాక్షి మేజర్ న్యూస్: మండలం కేంద్రమైన లేపాక్షి గ్రామ పంచాయతీ పంచాయతీ లోని గలిబి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి మహర్షి దేవాలయం అభివృద్ధి కొరకు, వాల్మీకి సోదరుల ఆహ్వానం మేరకు " రమామణి చారిటబుల్ ట్రస్ట్" అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ ఆలయాన్ని సందర్శించి తనవంతుగా రూ. 30,000/- గ్రామ వాల్మీకి పెద్దలు అందజేయడం జరిగింది.అనంతరం రమానందన్ కి వాల్మీకి పెద్దలు ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదినారాయణ , స్థానిక నాయకులు బోర్ల అంజిన రెడ్డి,మంజునాథ్,వాల్మీకి పెద్దలు ఆంజనేయులు,భగవంతప్ప ,గ్రామ వాల్మీకి లు, మహిళలు పాల్గొన్నారు.






## పలువురు అధికారులు ఉన్నతాధికారులకు అవార్డులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలోని పలువురు ఉన్నతాధికారులకు అధికారులకు విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ప్రశంస పత్రాలను, అందజేశారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా ఎస్పీ విరత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అదనపు ఎస్పీ పార్ల శ్రీనివాసులు చేతుల మీదుగా పలువురి మండల, జిల్లా స్థాయి అధికారులకు అవార్డులను అందజేశారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 591 మంది జిల్లా మండల స్థాయి అధికారులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డులను ప్రధానం చేశారు. జిల్లాస్థాయి అధికారులు 43 మందికి అవార్డులను ప్రధానం చేశారు. వారిలో ముఖ్యంగా సత్య సాయి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులు, పుట్టపర్తి సువర్ణ, పెనుగొండ ఆనంద్ కుమార్ ,ధర్మవరం ఏ మహేష్ ,కదిరి వివిఎస్ శర్మ ,ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఆదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. అదేవిధంగా జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులకు అవార్డులను ప్రశంస పత్రాలను అందజేశారు పలువురు పోలీసు ఉన్నతాధికారులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సోమందేపల్లి సర్వేర్, పెదపల్లి వినోద్ కుమార్ రెడ్డి ఎగ్రికల్చర్ ఇంజనీర్ తొండం గంగాద్రి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రాలను అందుకున్నారు.

## స్పందన చరణ్‌కు ఉత్తమ సేవా పురస్కారం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం ఆదివారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. స్పందన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్పందన ఫౌండర్ సీఈవో చరణ్ నంద చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేసింది. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతులమీదుగా చరణ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు జనవరి 28వ తేదీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలియజేశారు. జాబ్ మేళాలో మూడు కంపెనీలు పాల్గొంటున్నాయి కనుక నిరుద్యోగ యువత యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకులు 10 ఇంటర్, డిప్లమా, డిగ్రీ, ఐటిఐ పీజీ పూర్తి చేసి 18 నుండి 35 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులని తెలియజేశారు హాజరయ్య అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ఆధార్ కార్డు విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మక్బూల్ హుస్సేన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు ఈ కింద వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ https://rb.gy/lpgnqr.com నమోదు చేసుకోవాలని తెలియజేశారు

## రక్తదానం మహాదానం



పరిగి మేజర్ న్యూస్:రక్తదానం మహాదానమని, రక్తదానం పై అందరూ అవగాహన పెంచుకోవాలని మారుతి పిలుపునిచ్చారు పరిగి మండలం పెద్దిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చంద్రలేఖ అనే మహిళకు అనారోగ్య కారణాల వల్ల చాలా అరుదుగా దొరికే బీ నెగటివ్ రక్తం అవసరం అని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలియజేయడంతో వెంటనే రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ కు దృష్టికి తీసుకు వెళ్లడంతో మారుతి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలోఎస్ ఆర్ ఆర్ హెల్పింగ్ హాండ్స్ సహకారంతో నవీన్ ఆదికేశవ నారాయణస్వామి మిత్ర బృందం రక్తదానంచేశారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానంలో ముందుండాలని రక్తదానం మరొకరికి ప్రాణ దానమని అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదానం వంటి బృహత్తర కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు

# వృద్ధుడిని ఏమార్చి నగదు అపహరణ

- నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన
- వరుస ఘటనలు జరుగుతున్న మేల్కొనని అధికార యంత్రాంగం - నిద్రావస్థలో వ్యవస్థ



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సైబర్ మో, దొంగతనాలకు, మాయలు మంత్రాలు, మద్యం సేవించే వారికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. దేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉండగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని ముదిగుబ్బ మండలం పెద్దన్న గారి పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వృద్ధుడు చికిత్స కోసం వచ్చాడు. అతని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఓ ఆటో డ్రైవర్ ప్రబుద్ధుడు ఏకంగా అతనిని ఏ మార్చి అతని వద్ద ఉన్న 2500 అత్యంత చాకచక్యంగా ఎత్తుకెళ్లాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇలాంటి దౌర్భాగ్య ఘటనలకు కేంద్రంగా మారింది. అమాయకకు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న దుండగులు ఏకంగా వారిని యదేచ్ఛగా మోసం చేస్తున్నారు. ఈ అంశానికి వస్తే ఉదయం 8 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న వృద్ధుడిని అతని యోగక్షేమాలను ఆటో డ్రైవర్ అడిగాడు. దీంతో తనకు తెలిసిన వాడే అనుకుని అతనితో మాట కలిపాడు. అతని మొత్తం వ్యవహారాన్ని చెప్పుకొచ్చాడు. ఆసుపత్రికి వచ్చావు కదా నీ దగ్గర చిల్లర ఉందో లేదో నేను నీకు చిల్లర అందిస్తానని నమ్మబలికాడు. తనకు అవసరం లేదని చెప్పినా కూడా వినకుండా అతని దగ్గర ఉన్న 500 రూపాయలకు చిల్లరను అందించాడు. తన దగ్గర ఉన్న 4000 రూపాయలకు బదులుగా మొత్తం వ్యవహారం పూర్తయిన తర్వాత చూసుకుంటే కేవలం 1500 మాత్రమే మిగిలాయి. అందించిన 500 రూపాయలలో చిరిగిన నోటు ఉందని ఇది నువ్వు మార్చుకోలేవని ఎంతో చాకచక్యంగా చెప్పాడు. దీంతో అతను నమ్మి అతని చేతికి డబ్బులు ఇవ్వగా ఒక్కసారిగా అందులో నుంచి 2500 యదేచ్ఛగా కాజేశాడు. తీరా ఆటో డ్రైవర్ అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాడు. దీంతో ఏమైంది అని తెలుసుకునే లోపే అతని దగ్గర ఉన్న నగదును ఎంతో మెల్లగా ఎత్తేసుకున్నాడు. దీంతో వృద్ధుడు తన దగ్గర ఉన్న డబ్బులు కాజేసాడని ఆలస్యంగా గుర్తించాడు.. అతనికి మాత్రం తెలియదు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి వ్యవహారాలు రోజువారి తంతు అని అత్యంత జాగ్రత్తగా ఉండాలనే కనీస జ్ఞానం లేకపోవడంతో అతను యదేచ్ఛగా తన దగ్గర ఉన్న డబ్బులను పోగొట్టుకున్నాడు. జాగ్రత్త సుమా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చేవారు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఇక్కడ వైద్యం ఏమో కానీ డబ్బులు మాత్రం ఎంతో సులువుగా దోచేస్తారు.

# దర్గాలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు

తాడిపత్రి మేజర్ న్యూస్ :పట్టణంలోని అశోక్ పిల్లర్ సర్కిల్ లో ఉన్న సిద్ది భాష దర్గా నందు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు జరిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని గతంలో తెలిపారు. ఇందులో భాగంగా సిద్ది భాష దర్గా యొక్క అభివృద్ధి కోసం ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నియాజ్ భాషా, గోరబాషా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, అయుబు , తదితర ముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో ఆదివారం ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు నిర్వహించారు.ఈ వేడుకలో భాగంగా తొలు తగా దేశ నాయకులను స్మరించుకుని జాతీయ జెండాను వారు ఎగరవేసారు. అనంతరం విద్యార్థులు ప్రార్ధన గీతం ప్రారంభించారు. అనంతరం దేశ నాయకులను వారు స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రంగస్వామి మాట్లాడుతూ :- మన దేశ గొప్పతనాన్ని గురించి అదేవిధంగా ఎందరో మహానుభావాలా త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు అనంతరం ,గణతంత్ర దినోత్సవ విశిష్టతను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో ఉన్న బాలాజీ విద్య విహార్ కళాశాలలో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరణ కావించి జాతీయ జెండాకు కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా మనము ప్రతి సంవత్సరము జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.





## 'వేయిగొంతులు - లక్ష డప్పులు' కార్యక్రమం విజయవంతం చేయండి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్య గొంతుల ప్రచార కార్యక్రమంలో భాగంగా హిందూపురం పట్టణంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు నాగేంద్ర నాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 హైదరాబాదులో జరుగు లక్షలాది డప్పుల వేలాది గొంతుల భారీ ప్రదర్శనకు గ్రామానికి రెండు బస్సులు ఇంటికొక డప్పు సంకన వేసుకొని బయలుదేరాలని పిలుపునిచ్చారు. లక్ష డప్పుల కార్యక్రమం ద్వారా మాదిగల సత్తా యావత్ ప్రపంచానికి తెలియజేయాలని సందర్భంగా పిలుపునిచ్చారు. మంద కృష్ణ మాదిగకి భారత్ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ కేక్ కట్ చెసి సంబరాలు జరుపుకున్నారు. ఈ ప్రచార రథ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్, ట్రెజరర్ మల్లికార్జున, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, హిందూపురం ప్రెసిడెంట్ అంజన మూర్తి, కిరణ్ కుమార్, ఆదినారాయణ, రంగనాథ్, నగేష్, హనుమంతప్ప, సుందర్ రాజు, కిరణ్, పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలు అందజేత





ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ చేతుల మీదుగా ఎస్సై, మల్లికార్జునరెడ్డి, ఒడిసి ఒకటవ సెంటర్ అంగన్వాడీ కార్యకర్త జయమ్మ, లు తమ విధులు సక్రమంగా నిర్వహించి నందుకు కలెక్టర్ వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రతి ఒక్క అధికారి విధులను బాధ్యతగా నిర్వహిస్తే వాటి ద్వారా ప్రతిభ గుర్తింపు పొందుతారని తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో ఆదివారం 76 వ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ దేశానికి స్వరాజ్యం తెచ్చిన నాయకులు గురించి ప్రశంసిస్తూ, జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, అనంత చారి, ఎంపీడీవో, రాబర్ట్ విల్సన్, వ్యవసాయ అధికారి, ఇలియాజ్ అహ్మద్, అన్ని శాఖల అధికారులు, ఆయా పాఠశాల కరస్పాండెంట్, ఫక్రుద్దీన్, పిట్ట శివ శంకర్ రెడ్డి, మస్తాన్, మోహన్ రెడ్డి, జయ సింహా రెడ్డి, పాల్గొన్నారు. విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.







# ఘనంగా వద్దే ఓబన్న విగ్రహ ప్రారంభోత్సవం

- వద్దే ఓబన్న గురించి బావితరాలకు తెలిసేవిదంగా విగ్రహాల ఏర్పాటు.
- పట్టణంలో వద్దే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేసి వద్దే ఓబన్న సర్కిల్ గా నామకరణం చేస్తాం.
- విగ్రహ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర, మేజర్ న్యూస్ :**రాయలసీమ పౌరుషాన్ని, వడ్డెర కుల ఆత్మగౌరవాన్ని చాటిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు. వద్దే ఓబన్న అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని ఆమిదాల గొంది పంచాయితీ, ఏఆర్ రొప్పం గ్రామంలో ఆదివారం వడ్డెర సంఘం నాయకుల వద్దే ఓబన్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, కర్ణాటక రాష్ట్రం పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అదేవిధంగా రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు దేవెళ్ల మురళి, తెదేపా జిల్లా అధ్యక్షులు అంజినప్ప హాజరయ్యారు.. ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా వారు వద్దే ఓబన్న విగ్రహన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ,... తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరగబడి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన రేనాటి వీరుడు, తెలుగు ప్రజలు గర్వించదగిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వద్దే ఓబన్న అని వారు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వద్దే ఓబన్న వంటి స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి, భావి తరాలకు వారి చరిత్రను తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో వడ్డెర కులస్తులను గుర్తించి వారికి పనిముట్లను, భవన నిర్మాణ కార్మికుల లైసెన్స్ లను ఇచ్చి వారిని ఆదుకున్నామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వడ్డెర కులస్థులకు పదవులు వచ్చాయన్నారు. , వడ్డెర కులస్థుల సంక్షేమానికి, వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎమ్మెస్ . రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు దేవేళ్ళ మురళి, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ , టీడీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఆయకట్టుచైర్మన్ రఘురాం, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, అక్కంపల్లి బాబు, సర్పంచ్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, యూనిట్ ఇంచార్జ్ రామచంద్ర, నరసే గౌడ్, భాస్కర్ రెడ్డి, సుధప్ప, సిద్ధప్ప, దానకర్ణ ,రవి, వడ్డెర సంఘం నాయకులు , మహిళలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన 26-26 చిత్రలేఖనం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదర్శ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో చదివుతున్న చిన్నారులు చిత్రలేఖనంలో తమ సృజనాత్మకతతో అరుదైన కళాఖండాన్ని చిత్రించి,ఉపాధ్యాయులను, ప్రేక్షకులను అబ్బురపరిచారు.జనవరి 26 రిపబ్లిక్ డే విశేషాన్ని తెలిపే 26 సంఖ్యలో 26 మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను మువ్వన్నెల జెండా రంగులపై చిత్రించి, వీక్షకులు ఔరా! బుడతల్లారా ! అనేలా తమ ప్రతిభను చాటారు . వీరిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసిన గురువు వినోద్ కుమార్ డైరెక్టర్) మరియు ఆదర్శ ఉపాధయులు అజయ్, శ్రీనివాసులు, కరిష్మా, శర్మస్ ..అభినందించారు

## బ్రిలియంట్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, కార్తీక్ ల నేతృత్వంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జెండా ఆవిష్కరణ, జనగణమన ఆలపించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర సమర యోధుల వేషధార ణతో బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర సమర యోధుల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీయుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రశంసలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్:76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రం అందజేశారు. మండలంలో బీసీ బాలుర వసతి గృహము నందు వంట చేస్తున్న బికారి సాబ్ కి వసతి గృహము నందు ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల జ్యోతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్నందుకు గాను అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ, వార్డెన్ ఆంజనేయులు, ట్యూటర్ ప్రభాకర్, సిబ్బంది వెంకటరెడ్డి ,పుష్ప విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ కానిస్టేబుల్‌గా నరేష్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నరేష్ ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. విధి నిర్వహణ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సేవా తత్పరత గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపిక చేయగా ఆదివారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ బి.రత్న చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏఎస్ఓ గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఉత్తమ కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్నారు.





## ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, లైబ్రరీ, ప్రభుత్వ కళాశాల లతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అన్ని గ్రామ సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాలలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పుష్ప నివాలులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో పూల రెడ్డప్ప, ఎంపీపీ వైవి కౌసల్య, ఏపీవో మరియమ్మ ఏపిఎం జయంతి ఎంఈఓ లలితమ్మ, గ్రంథాలయ అధికారి మస్తాన్వలి, డాక్టర్ విజయ్, ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ సోంపాలెం నాగ భూషణ, శ్రీనివాసులు, పిజీ మల్లికార్జున, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, హిమదర్ రెడ్డి, హేమంత్ కుమార్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

కొత్తచెరువు మేజర్ న్యూస్: కొత్తచెరువు గ్రామంలో ఎంపీడీవో ఆఫీసు నందు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఏర్పాటు చేసిన జండా వందన వేడుకల్లో కొత్తచెరువు ఎంపీపీ రంగారెడ్డి గారి గాయత్రి రెడ్డప్ప రెడ్డ.పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గారు గారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య భారతం ఆవిర్భవించినా, భారతదేశ పౌరులకు 1950 జనవరి 26 వ తేదీన భారత రాజ్యంగ అమలుతో సంపూర్ణ స్వేచ్ఛ లభించింది. ఈ స్వేచ్ఛను మనకు అందించడానికి ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన వారు కొందరైతే, వారి జీవితాన్నే జాతికి అంకితం చేసిన వారు మరికొందరు. వారందరినీ స్మరిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు నడుచుకోవాలని, ఉద్యోగ నిర్వాహణలో ప్రతి ఒక్క ఉద్యోగి రాజ్యాగానికి అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశార. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో. నటరాజ్. ఏపీవో. నాగిరెడ్డి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ. బోయరాజు. మాజీ ఏ డి సి సి బ్యాంక్ డైరెక్టర్. రెడ్డప్ప రెడ్డి. నాయకుడు పాదయాత్ర వాల్మీకి శంకర్. ఎంపీటీసీ రఫీ ఆవుల అశోక్. బండ్లపల్లి సూరి. శోధన పల్లి రామాంజనేయులు. పూజారి నారాయణస్వామి . లక్కే రామ. బెల్లం హుస్సేన్. అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో కౌన్సిలర్ షేక్ రహమత్ బీ ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 12 వ వార్డు కౌన్సిలర్ రహమాత్ బీ చేతుల మీదుగా 12 వ వార్డు మోడల్ కాలనీ వున్న ఉర్దూ పాఠశాలలో మరియు అంగన్వాడి కంద్రంలో మరియు వార్డు సచివాలయం కార్యాలయములో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. జండా వందనము అనంతరం పాఠశాల పిల్లలకు మిఠాయిలు పంచారు. వార్డు ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహమత్ బీ, నాయకులు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : ఓపిడిఆర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరం లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడిఆర్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ రామ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి జిసి. ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను పరిరక్షించాలని రాజ్యాంగ పీఠికలో పేర్కొన్నట్టు ఈ భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక రాజకీయ, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం అంతస్తులలోనూ పౌరులందర్లోనూ స్వేచ్ఛ, సమానత్వం పెంపొందించ కోవాలని 26 నవంబర్ 49వ తేదీన మనకు మనము అందించుకోవడానికి నిర్ణయించుకొని రాజ్యాంగ ప్రకటన ద్వారా మనకు మనం సమర్పించుకున్నాము. అటువంటి ఈ రాజ్యాంగాన్ని ఈ దేశ ప్రజలు కాపాడుకోవాలని, భారత రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ చదవాలని, వాటిలో ఉన్న అంశాలను అమలు చేయాడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వరకు ప్రతి ఒక్క



భారత పౌరుడు పోరాడాలని ముఖ్యంగా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ పీఠికలో ఏవైతే హక్కులున్నాయో వాటిని అమలు చేయాలని అలా అమలు చేయకుండా రాజ్యాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని వారు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే నిజమైన దేశభక్తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా కమిటీ, రైతు కూలి సంఘం, ఐఎఫ్టియు, కే ఎన్ పి ఎస్, ఎస్సీ ఎస్టీ జేఏసీ, సమతా సైనిక్ దళ్, పట్టణ ప్రజల సంఘం, అరుణోదయ, ఇతర ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## డియంహెచ్ఓ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు





**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆవరణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి జండా వందనం చేయడం జరిగింది. అనంతరం జరిగినటువంటి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ ఎందరో మహనీయుల విరోచిత పోరాటం ద్వారా దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత వార్తావని లౌకిక ప్రజాస్వామ్య సార్వభౌమ గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అమల్లోకి వచ్చిందని తద్వారా ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం గా మనం జరుపుకుంటున్నామని ప్రజలందరికీ సమాన హక్కులు అవకాశాలను కల్పిస్తూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన పవిత్ర రాజ్యాంగం మనందరికీ సమాన అవకాశాలు హక్కులు కల్పించబడ్డారని తెలియజేశారు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సంపన్న ఆరోగ్య ఆనందమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ను ఆవిష్కరించి అభివృద్ధి పరుస్తున్న క్రమంలో మనమందరం పాలుపంచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని కోరారు, ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖలో పనిచేసే అన్ని క్యాడర్ల సిబ్బందికి రిపబ్లిక్ డే శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి డిపార్ట్మెంటల్ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. యుగంధర్, డా. అనుపమ జేమ్స్, డా. నారాయణస్వామి, డా. గంగాధర్ రెడ్డి, ఏవో గిరిజ మనోహర్ రావు, డిఎంఓ ఓబులు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, మినిస్ట్రీయల్ సిబ్బంది విజయ భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు, పవన్, సురేష్, కమలాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**– జెండా వందనం చేసిన జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యేలు**

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకున్నాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ లు జెండా వందనం చేశారు. ఎందరో మహానుభావుల స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితం వల్ల రాజ్యాంగ ఫలాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్స నాయుడు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రామలింగారెడ్డి, దేవల మురళి, రాయల్ మురళి, జిల్లా ప్రచార కార్యదర్శి కూచి హరి, శాలివాహన డైరెక్టర్ లక్ష్మీనరసింహులు, కురవ నారాయణస్వామి, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వడ్డే వెంకటేష్, మహిళా రాష్ట్ర ప్రధానకార్యదర్శి స్వప్న, మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, జిల్లా నాయకులు సరిపుటి రమణ, కృష్ణ కుమార్, మాజీ కౌన్సిలర్ సరళ, భవాని, చరిత, లక్ష్మీ నరసింహులు, బాలకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకటప్ప, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జాతీయ జెండాకు అవమానం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రంథాలయ ఆవరణలో జాతీయ జెండాను అవమానపరిచేలా తిరగవేసి ఎగుర వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15, జనవరి 26వ తేదీ లలో ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలు, మేరకు భక్తిశ్రద్ధలతో ఎటువంటి అపచారం జరగకుండా జాతీయ జెండాను ఎగుర వేయాల్సి ఉండగా నిర్లక్ష్యంగా జాతీయ జెండా గౌరవాన్ని అవమానపరిచేలా అపసవ్య దిశలో ఎగురవేయడం జరిగింది. దీనిని గమనించిన ఎంఈఓ రమణప్ప, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ జాతీయ జెండాను సక్రమైన రీతిలో ఎగురవేసి అభివాదం తెలియజేశారు.



## అనంత రత్న అవార్డు అందుకున్న నెరమెట్ల ఎల్లన్న

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ ప్రజల సమస్యలపై , బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలపై, మహిళా హక్కులు, సంరక్షణపై చేసిన అనేక పోరాటాలను, సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తిస్తూ నెరమెట్ల ఎల్లన్న కు 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక సేవా కార్యకర్తగా అనంత రత్న అవార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నుంచి అందుకున్నాం





## పద్మ భూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించిన సందర్భంగా పుట్టపర్తి లో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన నందమూరి బాలకృష్ణ గారి అభిమానులకు పండుగ అని ఆయన భారతీయ సినిమాలో నిజమైన లెజెండ్, రాజకీయాల్లో స్ఫూర్తిదాయకమైన నాయకుడు మరియు అంకితభావంతో కూడిన పరోపకారి, తెలుగు సంస్కృతికి, ప్రజాసేవకు, కళలకు ఆయన చేసిన సేవలు అసమానమైనవి. విలక్షణమైన పాత్రలతో మనల్ని మైమరిపించడమె కాకుండా సినీ చరిత్రలో రికార్డులు సృష్టించాలన్న వాటిని తిరిగిరాయాలన్న ఆయనకే సాధ్యం ఇవే కాకుండా బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లెక్కలేనన్ని జీవితాల్లో మార్పు తీసుకురావడం బాలయ్య బాబుగారికకె సాధ్యం అటువంటి బాలయ్యబాబు గారికి పద్మభూషణ్ అవార్డు రావడం ఆయన అభిమానులకు పండుగే . ఈ కార్యక్రమంలో ఎన్బీకే ఫాన్స్ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ శ్రీరాములు మాజీ జెపీటీసీ చెన్నకేశవులు మల్లికార్జున అర్జున నాగేంద్ర యాసిన్ కుళ్లాయప్ప సురేష్ తేజ పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా పతాక వందన సమర్పణ చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు.బ ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్రకుమార్, మండల ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీడీవో దివాకర్, ఏవో శ్రీనివాసులు, ఈ ఓపిఆర్డి వెంకట్ నాయుడు, ఎంఈఓ వెంకటస్వామి, పలువురు ఎంపీటీసీలు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

### పాల్గొన్న మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ వేడుకల్లో తెదేపా నాయకుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ బోయ రామాంజనేయులు పాల్గొని విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన జాతీయ నాయకులకు వందనాలు చేశారు. తెల్ల దొరల పాలన అంతమొందించేందుకు వారు చేసిన త్యాగఫలమే నేటి గణతంత్ర దినోత్సవానికి నాంది అని రామాంజనేయులు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని ఆ వత్తు దేశం జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి వారికి నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నా రాజకీయ ఎదుగుదలపై కుట్ర : ఎమ్మెల్యే

గార్లదిన్నె మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం లో దళిత ఎమ్మెల్యే అయిన నన్ను రాజకీయంగా కుట్రపడి సామాజిక మాధ్యమాల్లో నా పై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఆడియో రికార్డులకు నాకు నా కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని వివరించారు కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటుందని గుర్తు చేశారు ఇసుక అక్రమ రవాణా పై పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశాను. ఇసుక అక్రమ రవాణా చేయడానికి ఎవరు ప్రయత్నించినా వారిని అడ్డుకొని అరెస్టులు చేయండని తెలిపాను. ఎమ్మెల్యే పేరు నా కుటుంబం పేరు చెప్పుకొని కొందరు అధికారులను భయపెడుతున్నారు. వారి వివరాలను తెలుసుకొని ఎప్పటికప్పుడు ఖండిస్తూ వస్తున్నాము. ఈ నేపథ్యంలో నా రాజకీయ ఎదుగుదలను అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నంలో ఇలాంటి దుష్ప్రచారం సాగుతోంది. కార్యకర్తలు నాయకులు పార్టీ నాకు తోడుగా నిలుస్తుంది.



అయితే దళిత మహిళ ఎమ్మెల్యేని అనే చిన్న చూపుతో కొన్ని దుష్టశ క్తులు ప్రతిరోజూ నాపై ఏదో ఒక దుష్ప్రచారానికి ఓడి కడుతున్నారు. ఇసుక అక్రమ రవాణా అంటూ నాకు అంటగడుతున్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎన్ని కేసులు నమోదు అయ్యాయి అన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. ఆరు మండలాల్లోన ఇసుకకు సంబంధించిన అనేకమైన కేసులు నమోదు చేశారు. పార్టీకి సంబంధించిన వారైనా వారి వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఇసుక అక్రమ రవాణా పై పోలీసులు చర్యలు తీసుకుంటున్న కొందరు పోలీసుల కళ్ళు కప్పి రవాణా చేస్తున్నారు. పోలీసులకు సైతం ఇసుక అక్రమ రవాణా పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశాను. వాస్తవాలను నియోజకవర్గ ప్రజలు గమనించాలని కోరుతున్నాను.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

**- అనుమానాలు వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు - మృతికి నివాళులు అర్పించిన పరిటాల శ్రీరామ్**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలోని తాటిచెర్ల రైల్వే గేట్ సమీపంలో రాప్తాడు నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన తోపుదుర్తి మహేశ్వరరెడ్డి శనివారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. అతని స్నేహితుడు శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో నగర శివారులోని తాటిచర్ల రైల్వే గేటు వద్ద వదిలి వెళ్లాడు. తన స్నేహితుడు వస్తున్నారని తాను రాత్రి 11 గంటల సమయంలో వస్తానని తెలిపాడు. దీంతో అతను రాత్రి పది గంటల యాభై నిమిషాలకు మహేశ్వర్ రెడ్డి కి ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అతను ఈ అంశం గురించి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. అయితే సామాజిక మాధ్యమాలలో 7 గంటల సమయంలో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని పోస్ట్ పెట్టినట్లుగా అతని బంధువులు తెలుపుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా గత ఎమ్మెల్యేకు వ్యవహరించిన అతను ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత తీవ్ర నిరాశతో ఉన్నట్లు దీంతో గత ఎమ్మెల్యే పై సామాజిక మాధ్యమాలలో పోస్టింగ్ లను పెట్టినట్లు దీనిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గత వారం రోజుల క్రితం అతను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల శ్రీరామ్ కలిసినట్లు దీంతో మృతి పై అనుమానాలను టిడిపి నేతలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చురీలో తెలుగుదేశం పార్టీ ధర్మవరం ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్ సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సోములదొడ్డి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు రైల్వే పోలీసులకు






సమాచారం అందించడంతో రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విషయాన్ని తెలియపడంతో మృతి చెందిన యువకుడు మహేశ్వర్ రెడ్డి గా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్వపరిపాలన ప్రారంభమే రిపబ్లిక్ డే : వక్తలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: పరాయి పాలన పారద్రోలాక, దేశ సార్వభౌమత్వ పరిరక్షణ, సమగ్రత, అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత, గౌరవం, ప్రజాస్వామ్య పాలన అందించడానికి రూపొందించుకున్న భారత రాజ్యాంగ అమలు రిపబ్లిక్ డే అని ఆదివారం మండల వ్యాప్తంగా అత్యంత ఉత్సాహం దేశభక్తితో నిర్వహించిన రిపబ్లిక్ డే కార్యక్రమాలలో పలువురు వక్తలు పేర్కొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి రిపబ్లిక్ డే ప్రత్యేకతను, స్వాతంత్ర పోరాట యోధుల త్యాగాలను, రాజ్యాంగ నిర్మాతల విశిష్టతను వివరించారు, రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక ప్రీవియస్ పాఠశాల విద్యార్థులు సుమారు 70 అడుగుల పొడవు కలిగిన జాతీయ జెండాను, జాతీయ నాయకుల చిత్రపటాలు చేతబట్టి నినాదాలు చేస్తూ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం స్థానిక బస్సుల తర్వాత మానవహారంగా నిలచి పలువురు విద్యార్థులు యోగాసనాల ద్వారా జాతీయ జెండాను చేతబట్టి ఎగురవేశారు. జాతీయ జెండా, యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకర్షించాయి, స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ఎంపీడీవో దివాకర్, తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ నారాయణ స్వామి, ఎమ్మార్సీ కార్యా లయంలో



ఎంఈఓ రమణప్ప, వివిధ శాఖల కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం తెలియజేశారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, సిపిఐ నాయకులు శ్రీనివాసు లు,వివిధ పార్టీలు, ప్రజాపక్షాల నాయకులు రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించి, అంబేద్కర్, రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రాధాన్యత తెలియజేశారు.



## గ్రంథాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



గార్లదిన్నె మేజర్ న్యూస్ మండలం కేంద్ర లోని స్థానికగ్రంథాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రంథాల అధికారి శిరీష ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రంథాలయం అధికారి శిరీష మాట్లాడుతు..జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యం విద్యార్థులకు తెలియజేశారు. ఒక దేశానికి రాజ్యాంగం అనేటువంటిది ఎంత ముఖ్యమో రాజ్యాంగం లేకపోతే ఆ దేశం యొక్క అభివృద్ధి ఉన్నతి ఎలా ఉంటుందో ఏ విధంగా పతనమవుతుందో అనే విషయాలను వివరంగా విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ప్రతి పౌరుడు రాజ్యాంగం గురించి తెలుసుకొని అందులో భారత పౌరులకు కల్పించిన హక్కుల గురించి ప్రస్తావిస్తూ అదేవిధంగా ప్రతి భారత పౌరుడు మన జాతికి చేయాల్సినటువంటి కర్తవ్యాలను బాధ్యతలను వివరించారు. మన భారతజాతిని ఉద్దేశిస్తూ మన జాతీయ పతాకాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులు కు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాషింగ్ మిషన్లు వితరణ



కదిరి, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కదిరి రూరల్ మండలంలోని మోటుపల్లి లో ఉన్న ఆర్డిటి పాఠశాలకు డాక్టర్ మదన్ కుమార్, ఆర్ ఎండి ఎలక్ట్రానిక్స్ యజమాని మైసూర్ బిడి బాబ్జాన్ లు రెండు వాషింగ్ మిషన్లు అందజేశారు. పాఠశాలలో చదువు తున్న దివ్యంగా విద్యార్థులకు ఉపయుక్తంగా వాషింగ్ మిషన్ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ రెడ్డి ప్రత్యేక పాఠశాల మేనేజర్ మధు, ఉపాధ్యాయులు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవం



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కదిరి పట్టణం లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జాతీయ పతాకాన్ని విద్యాసంస్థల అధినేత మూమెంట్ సలీం భాష ఎగుర వేశారు. ఈ సందర్భం గా సలీం భాష మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. అనంతరం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణ పట్టణ ప్రజలకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ రోజు హిందూపురం ప్రధాన వీధుల్లో 1000 అడుగుల జాతీయ జండాను ర్యాలీగా వాసవి క్లబ్ మరియు సరస్వతీ విద్య మందిరం మూడు పాఠశాలలో చదివే 500మంది విద్యార్థినీ విద్యార్థుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు దాసా సందేష్, అంతర్జాతీయ సహాయ కార్యదర్శి కట్టా అమర్, జోనల్ చైర్మన్ ఎం రామమూర్తి, క్లబ్ మాజీ అధ్యక్షులు దాసా గంగాధర్ కేవిఎన్ సూర్యనారాయణ, అద్యక్షులు ఏం రాజేంద్ర గుప్త, కోశాధికారి కిరణ్, ఉపాధ్యక్షులు సంకు శ్రీనివాసులు, డైరెక్టర్ దేవేంద్ర, స్కూల్ కమిటీ వారు, తదితర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఇతర జిల్లా కురుబలకు టికెట్లు కేటాయిస్తే ఓడిస్తాం

### – జిల్లా కురబ యువజన సంఘం నాయకులు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏ ప్రధాన రాజకీయ పార్టీలైన ప్రతిపక్ష పార్టీ అయినా 2029 లో అనంతపురం జిల్లా కురుబలకు కాకుండా ఇతర జిల్లా కురుబలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయిస్తే కచ్చితంగా ఓడిస్తామని కురుబ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిల్లే మంజునాథ్ హెచ్చరించారు. కురుబ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిల్లే మంజునాథ్ ఆదివారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో అనంతపురం జిల్లా కురుబ సంఘం కమిటీ నాయకులతో సమావేశమై మాట్లాడారు. 2019 లో వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాకు ఒక్క ఎంపీ, రెండు ఎమ్మెల్యేలు టికెట్లు కేటాయించడంతో కురుబ కులస్తులు ఓట్లు వేసి గెలిపించారు. గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చారు. ఐదు సంవత్సరాలు పాటు మంత్రులుగా కొనసాగిన మీరు జిల్లాలో కార్పొరేషన్ మార్కెట్ యార్డ్ మున్సిపల్ చైర్మన్ నామినేట్ పదవుల విషయంలో కురుబ కులస్తుల్లో ఏ ఒక్కరికైనా జగన్ దృష్టికి తీసుకెళ్లి పదవులు ఇప్పించారా అని మాజీ మంత్రులకు ఘాటుగా ప్రశ్నించారు. సమస్యల పరిష్కారం కోసం కురుబ కులస్తులు మీ దగ్గరికి వస్తే నాది ఏమీ జరగదు అంతా రెడ్లదే జరిగేది అన్న మీరు.. ఇవాళ మంత్రి అయ్యారు. ఆ నియోజకవర్గంలో గెలిచే అవకాశం లేకున్నా.. నియోజవర్గం పార్లమెంటును చేంజ్ చేసి ఇచ్చిన ఘనత వైసిపి అధినేత జగనన్నే అని. తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేస్తే పుట్టగతులు ఉండవని చురకలు అంటించారు. జిల్లాలో ఇలాంటి వారికి మరో ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు ఇస్తే కురుబ కులస్తులు కచ్చితంగా ఓడిస్తారని హెచ్చరించారు. అనంతపురం జిల్లాలో పార్టీ కోసం కష్టపడే కురుబ కులస్తులను వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి గుర్తించాలన్నారు. రాబోవు 2029 ఎన్నికల్లో ఏ రాజకీయ ప్రధాన పార్టీలైన ప్రతిపక్ష పార్టీ లైనా. ఇతర జిల్లాల్లో ఉన్నవారికి కాకుండా అనంతపురం జిల్లా కురుబ లకు ఎంపీ, ఎమ్మెల్యేలు టికెట్లు కేటాయిస్తే కచ్చితంగా భూజ స్కందాలపై వెసుకునీ గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోబిల్లే మంజునాథ్ కురుబ యువజన సంఘం. రాష్ట్ర అధ్యక్షులు రాగే పెద్దప్ప బాల పోతున్న, కొత్తపల్లి సురేష్, రాప్తాడు గోపాల్ ఆకులేటి రాము, సుధాకర్, మోహన్ పాటిల్ నాగరాజు కత్తి సంతోష్ దాసరి జయ కుమార్, బండమీద పల్లి విజయ్, చిట్ట్రా గురుప్రసాద్, మల్లికార్జున, రాము, ముసుకు బుల్లె రాము, వెంకటేష్, సోముల్ దొడ్డి కుమార్, బీమా, కొండా పాల్గొన్నారు.

# ఉద్యమ నేత మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు

### – అనంతలో ఎమ్మార్పీఎస్ శ్రేణుల సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పై అనంతలో ఎమ్మార్పీఎస్ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. ఆదివారం నగరంలోని స్థానిక ఉపాధ్యాయ భవన్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్నారు. గతంలో వర్గీకరణ 2000 నుండి 2004 వరకు అమలు అయినందుకు 22 వేల మందికి మాదిగలకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గుండె జబ్బుల పిల్లల కోసం జరిపిన ఉద్యమం ఆరోగ్యశ్రీ పథకం రావడానికి కారణమైందన్నారు. వృద్ధులు, వితంతులు, వికలాంగులకు పెన్షన్లు పెంచే ఉద్యమం నడపడం వల్లనే ఆ పెన్షన్లు పెరగడానికి దారి తీసిందని, ఇలాంటి మానవీయ కోణంలో కులాలకు, మతాలకు అతీతంగా మంద కృష్ణ మాదిగ సమాజంలోని పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నిర్వహించారు. ఈ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించిన కేంద్రం నిన్న ప్రకటించిన పద్మ అవార్డులలో మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషకరం. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర శేఖర్, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ భూషణ్, ఎంఎస్పి సీనియర్ నేతలు పెద్ది రాజు, ఆదినారాయణ, నరసింహులు, సునీత, తిమ్మరాజు, మారేన్న, పెద్ద పుల్లయ్య, ఎం ఈ ఎఫ్ నగర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టప్ప, ఎమ్మార్పీఎస్ నేతలు ఓబులేసు, పామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ కిఫాయతుల్లా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డిసిసి అద్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా, చేతుల మీదుగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలు ఆలపిస్తూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రసంగించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగమూర్తుల



పోరాట పటిమే నేటి గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవకాశం అన్నారు. ఈ సుభ సంధర్భంగా జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఆనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం

### జెండా వందనం చేసిన జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపీపీ పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు గర్వించే స్థాయిలో మన భారత దేశ రాజ్యాంగాన్ని లిఖించడం జరిగిందన్నారు. 1950 వ సంవత్సరంలో రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థులకు బళ్లారి అనిల్ కుమార్ వివరించారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో ప్రజలకు సేవలందిస్తున్నాం

**- 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- నగరంలో పలు చోట్ల జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి**

**- అసలైన రాజ్యాంగం ఇప్పుడే అమవుతోందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** స్వాతంత్రం కోసం ఎంతో మంది నాయకులు ఎన్నో త్యాగాలు చేశారని... అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాలన సాగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో పలు చోట్ల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ముఖ్యనాయకులంతా పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అసిస్టెంట్ కలెక్టర్, కమిషనర్ వినూత్న, మేయర్ వసీంతో, డిప్యూటి మేయర్లు, మున్సిపల్ సిబ్బంది, కలసి పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా 1950 జనవరి 26 నుండి మనం జరుపుకుంటున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన మహనీయులందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. గతంలో ఏపీలో అదే భారత రాజ్యాంగం పరిహాసానికి, ధిక్కారానికి గురయ్యాయని.. కానీ ఇప్పుడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిజమైన రాజ్యాంగం అమలవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

# విద్యాలయాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు..





**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** భారతదేశ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆదివారం ఉదయం నగరంలోని పలు విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా వందనం చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. భారతదేశ రాజ్యాంగ ఔనత్యం గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు.

## సాయి విజ్ఞాన్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్..

అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన పాఠశాలలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ లావణ్య రామ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వ్యాసరచన, డ్రాయింగ్ ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు. సాయంత్రం లలిత కళా పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సాయి విజ్ఞాన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



## - ఎస్సార్ ప్రైమ్ పాఠశాలలో జెండా వందనం..

అనంతపురం బెంగళూరు హైవే లో ఉన్న ఎస్సార్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ ఇన్చార్జ్ శివకుమార్ హాజరై జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ పాఠశాల ఏజయం వెంకట, కళాశాలల ఏజీయం జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ కళాశాలలో గణతంత్ర వేడుకలు..

అనంతపురం సాయి విజ్ఞాన్ కళాశాలలో కరస్పాండెంట్ శివశంకర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రమాదేవి, ప్రిన్సిపాల్ తులసీదాస్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు..

అనంతపురం ఆదిమూర్తి నగర్ శ్రీ చైతన్య తొమ్మిదవ బ్రాంచ్ లో ప్రిన్సిపాల్ శాంతా ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి హాజరై జెండా వందనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్ రెడ్డి, డిన్ గంగాధర్, ప్రైమరీ జోనల్ ఇన్చార్జ్ పూజ, ప్రైమరీ ఇన్చార్జ్ దీప, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ బతుల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

